# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
17వ వసంతంలోకి
## నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
సోమవారం 08, జనవరి 2024 పేజీలు - 8


## కాంగ్రెస్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే కుంభం



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిని హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకుల నూతన క్యాలెండర్ ను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బాతరాజు ఉమా బాల నరసింహ నాయకులు గరిసే రవి మైసొల్ల లక్ష్మీనరసింహ వెలిమినేటి సత్యనారాయణ మైసొల్ల యాదగిరి వెంకటేష్ నరసింహ మైసొల్ల ప్రశాంత్ ప్రవీణ్ బొడ్డుపల్లి నరేష్ దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లోరైడ్ నీటితో గిరిజన ప్రజల దాహార్తిని తీర్చిన ప్రజాప్రతినిధి

- కృష్ణ వాటర్ గంగ పాలు, ఫ్లోరిన్ వాటర్ ప్రజల పాలు
- ప్రజలకు పాయసం ఇస్తున్నారా ? విషం ఇస్తున్నారా ?
- నమ్మితే గొంతు కోస్తున్నారాన్న గిరిజన ప్రజల ఆవేదన !



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : నమ్మితే గొంతు కోయడం కొందరి ప్రజాప్రతినిధులకు తెలుసు. నమ్మినవారికి ఓటు వేయడం గిరిజనప్రజలకు తెలుసు. ఏది ఏమి అయితేనేమి కృష్ణ వాటర్ నీళ్లు (రాకపోయే) గంగపాలు చేసి భూమిలో ఉన్న ఫ్లోరైడ్ వాటర్ తీసి ప్రజల దాహార్తి తీర్చడం కొందరి ప్రజా ప్రతినిధులకు తెలుసు అనడంలో అతిశయోక్తి లేకపోలేదు. అందరూ నమ్మే వ్యక్తి అందర్నీ గొంతు కోసి పోస్టుమార్టం పంపిస్తారు అనడం అతిశయోక్తి కాకపోగా కానీ కొండమల్లేపల్లి మండల పరిధిలో జరిగే తీరు అదే అని చెప్పడంలో కొత్తేమి కాక లేకపోలేదు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మిషన్ భగీరథ ప్రాజెక్టు ప్రారంభించి, అదే రీతిలో పూర్తి చేసుకొని ఏ ఇంటికైనా మంచినీరు, కృష్ణ నీరు అందకపోతే ఫిర్యాదు చేయమని, రాకుంటే ఓటే అడగమని మాజీ ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రకటించినప్పటికీ.... ఆది ఏమైందో కానీ మంచినీరు దొరకడం లేదని ప్రతి గ్రామంలో కృష్ణ నీరును పాతవెయ్యడంతో దాన్ని కాపాడవలసిన ప్రజాప్రతినిధి కుక్కకు బొక్కవేసినట్టు తప్పని పరిస్థితిలో తన సొంత డబ్బులు వెచ్చించి ఫ్లోరిన్ నీరును భూమిలో నుంచి వెలికి తీసి ప్రజలకు విషం ఇచ్చినట్లుగా ఫ్లోరిన్ నీరే అందించడానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారంటే దీంట్లో ఉన్న మర్మం ఏంటో ప్రజలకు అర్థం కాని పరిస్థితి దాపురించక పోలేదు. ఈ విషపు ఫ్లోరిన్ నీరు వద్దని రాష్ట్ర ప్రభుత్వమే దానికి పాతర వేసి కృష్ణా జలాలు అందించాలని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నప్పటికీ దానిని పాతర వేసి మండల ప్రజా ప్రతినిధి భూమిలో ఉన్న ఫ్లోరిన్ నీరు అందించుటకు తహ తలాడుతున్నారు. అంటే బిస్కెట్లు చాక్లెట్లు ఇచ్చి వలవేసి ఏమి పడదామని ఆలోచిస్తున్నారో మండల ప్రజలే అర్థం చేసుకోవాల్సిన పరిస్థితి దాపురించిక పోలేదు. ఇటీవల మండల పరిధిలో ఏడేనిమిది గ్రామ పంచాయతీలలో నిర్వహణ లోపంతో కృష్ణా జలాలు అందకపోవడంతో దానిని సరి చేయవలసిన అధికారులు ఆటకేక్కడం, ప్రజా ప్రతినిధులు ఎప్పటికప్పుడు రివ్యూలో విఫలం కావడంతో నీటి సమస్య పెరిగిపోతుంది. దీనిని చూడవలసిన ప్రజాప్రతినిదే దానికి పాతర వేసి భూగర్భ జలాలపై, ఫ్లోరిన్ వాటర్ పై కన్నేసి ప్రజల నడ్డి విరచడానికి కంకణం కట్టారు అంటే దీని వెనుక ఉన్న మర్మం ఏంటి, మాయ ఏంటి... ప్రజలు ప్రజలు అర్థం చేసుకోక తప్పదేమో.. ప్రజలను మోసం చేసే మోసకారపు నాయకులను, ప్రజా ప్రతినిధులను ఇటీవల బుద్ధి చెప్పినట్టుగానే.... వీరిని గుర్తుపెట్టుకొని మోసం చేసే వారినికి తగిన గుణపాఠం చెప్పవలసిన అవసరం లేకపోలేదు. అందరిని ఉద్ధరిస్తారు అని మండల ప్రజా ప్రతినిధిగా అందరూ ఇష్టపడ్డ ఇప్పటికి పాయసాన్ని పక్కనపెట్టి ఫ్లోరిన్ నీటిని, కుక్కలకు వేసినట్లు చాక్లెట్లు బిస్కెట్లు ఇచ్చి ప్రజలను మోసం చేస్తారు అని వారి మోసపూరిత ఆలోచనలను పసిగట్ట వలసిన అవసరం లేకపోలేదని మండల కేంద్రంలోని పలువురు ప్రజా ప్రతినిధులతో పాటు, అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులు సైతం, మరికొందరు ప్రజలు బహిరంగంగానే విమర్శలు చేస్తున్నారు. వారి ఆలోచన ఎదిగా ఉన్నప్పటికీ ప్రజలు మోస పోవడానికి సిద్ధంగా లేరని, ప్రజలు తిరగబడి ఎవరికి ఎప్పుడు బుద్ధి చెప్పలో అప్పుడే చెప్తారని ప్రజలు చెప్పకనే చెప్తున్నారు.

ఏఐటియుసి ఆధ్వర్యంలో

## పెరిగిన రేషన్ షాప్ హామాలీల రేట్లు



పల్లా దేవేందర్ రెడ్డి

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లాలో రేషన్ షాపులకు బియ్యం దిగుమతి హామాలి రేట్లు 8 రూపాయల నుంచి 12 రూపాయలకు పెరిగినట్లుగా సివిల్ సప్లై హమాలీ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఏఐటీయూసీ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి తెలిపారు. మంగళవారం నల్లగొండలోని ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో రేషన్ డీలర్స్ అసోసియేషన్, సివిల్ సప్లై హామాలి యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో డీలర్ సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు కార్యదర్శి సత్యనారాయణ, ఏఐటియుసి కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో చర్చలు జరపడం జరిగింది. ప్రతి 2 సంవత్సరాలకు ఒకసారి రేట్లు పెరిగే విధంగా గతంలో ఉన్న ఎనిమిది రూపాయలను 12 రూపాయలకు పెంచుతూ డీలర్లు అంగీకరించడం జరిగిందనీ దేవేందర్ రెడ్డి తెలిపారు. హమాలీలకు సమగ్ర చట్టం రూపొందించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని కోరారు. రేషన్ షాప్‌లో దిగుమతి హామాలిని కూడా ప్రభుత్వమే చెల్లాయించే విధంగా చర్యలు తీసుకోవాలని బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పారేపల్లి నాగరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి వైద్యుల సత్యనారాయణ జిల్లా కోశాధికారి కోటగిరి సూర్యనారాయణ నల్లగొండ డివిజన్ అధ్యక్షులు పులిచింతల సత్తిరెడ్డి దేవరకొండ డివిజన్ అధ్యక్షులు కోర్రా శంకర్ నాయక్, సివిల్ సప్లై హమాలీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొనకొండ వెంకటేశ్వర్లు, మహేష్,,శ్రీను, భద్రయ్య ,సత్యం, రాము, మధు, బుచ్చయ్య అశోక్, శ్రీశైలం పుల్లారావు కొండల్ కోటేశ్వరరావు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా 10497 అభయ హస్తం దరఖాస్తులు..

నడిగూడెం, మేజెర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 6 గ్యారంటీల అమలు కొరకు ప్రజాపాలనలో భాగంగా ఈ నెల 2నుండి 6వరకు దరఖాస్తుల స్వీకరించగా మండల వ్యాప్తంగా అభయ హస్తం దరఖాస్తులు 10497 వచ్చినట్లు తాసిల్దార్ హేమమాలిని తెలిపారు.స్వీకరించిన దరఖాస్తులను డాటా ఎంట్రీ చేయుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని ఈ నెల 17 వరకు డాటా ఎంట్రీ పూర్తి చేయసున్నట్లు తెలిపారు.

## ధనుర్మాస వ్రత మహోత్సవం



నలగొండ అర్బన్, మేజర్‌న్యూస్ : ధనుర్మాస ఉత్సవంలో భాగంగా ఆదివారం రాత్రి రామగిరి సీతారామచంద్రస్వామి దేవస్థానానికి శ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్‌స్వామి దేవాలయం సందర్శించారు రాములవారిని గోదా అమ్మవారిని దర్శించి అనంతరం భక్తులకు ధనుర్మాస వ్రత విధానం గురించి వివరించారు ప్రతిరోజు ఆండాలు అమ్మవారి చిత్రపటమునకు దీపారాధన చేసి గోదా అష్టోత్తరం చదవాలి తల్లి రచించిన ముప్పది పాశురమును చదవాలి భోగి రోజు చక్కెర పొంగలి ప్రసాదం చేసి టెంకాయ కొట్టి పూజించాలి ప్రసాదాలు నైవేద్యంగా పెట్టాలి కోరికలు సఫలమైనట్లు తమ ప్రత్యక్ష అనుభవాలు భక్తులకు తెలియజేశారు. గోదా అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీమాన్, నల్లాన్ చక్రవర్తుల రామకృష్ణమాచార్య తదితరులు పాల్గొన్నారు.



# బాల రాముని విగ్రహ పూజ అక్షింతలు ప్రతి ఇంటికి పంపిణీ



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : మల్లాపురం గ్రామంలో అయోధ్య శ్రీ బాల రాముని విగ్రహ  పూజ అక్షింతలు ప్రతి ఇంటికి పంపిణీ చేసే కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ కర్రె వెంకటయ్య పాల్గొన్నారు. అయోధ్యలో శ్రీ బాల రాముని నూతన విగ్రహ ప్రతిష్ట గావించడం భారతదేశానికి అపూర్వమైన ఆధ్యాత్మిక గౌరవం చేకూరనున్నది ప్రతి భారతీయుడు గర్వించ దగ్గ విషయం అని మన గ్రామంలో ప్రతి కుటుంబంకూడా అన్ని సుఖ సంతోషాలతో ఆధ్యాత్మికంగా ఉండాలని కోరుకుంటున్నాను అన్నాడు. ఆయన వెంట ఉప సర్పంచ్ పల్లెపాటి మాధవ్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కర్రె బీరు మల్లయ్య, వార్డు సభ్యులు జిన్నా బాలరాజు, గుల్లేని భాస్కర్, జీడిమడ్ల కృష్ణారెడ్డి, గోపికృష్ణ, స్వామి, గ్రామస్తులు గడసంతల ఆంజనేయులు, మోటే ఐలయ్య, కంకల శ్రీధర్, గడసంతల తుకారాం, కర్రె చంద్రశేఖర్, కంకల సిద్ధులు, కొండం సత్తయ్య, కర్రె గణేష్, సిద్ధులు, కళ్లెం సాయి తదితరులు పాల్గొన్నారు.

**రామన్నపేట :** రామన్నపేట పట్టణంలో ఆదివారం  శ్రీరాముల వారి అక్షింతల



వితరణలో భాగంగా ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు చేసినా అనంతరం 60 మంది భక్తులు మూడు బృందాలుగా శివాలయం వీధి, మేరువాడ, ఎంప్లాయీస్ కాలనీ శ్రీరామ్‌నగర్ రైల్వేస్టేషన్ కాలనీలలో ఇంటింటికి తిరుగుతూ పూజిత అక్షింతల వితరణ చేశారు. అయోధ్యలో రామాలయం ప్రాణప్రతిష్ట జరిగే జనవరి 22 రోజున ప్రజలందరూ దీపావళి పండుగ జరుపుకొని ఇంటికి 5 దీపాలు వెలిగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ కన్నెగంటి వెంకటేశ్వర చారి, చెన్నకేశవస్వామి ఆలయం చైర్మన్ లవనం ఉపేందర్, సింద్దం లింగయ్య, శీలా నాగభూషణం బాసరాజు అశోక్, కొంపల్లి సురేష్, శ్రీనివాస్, మండల సహ సంయోజక్ జంగిలి కోటి, విస్తారక్ బి.సురేష్, కట్కూరి బిక్షం, మంద్ర సత్యనారాయణ, వంశీ, మామిండ్ల పల్లి ధీరజ్, లవణం వెంకట్, సంతోష్, నామనంది వినయ్, మోటే సుధీర్, చిన్నపాక స్వామి, అజయ్, యశ్వంత్ బాసరాజు  హిందూ, అక్కినపల్లి హారిక, కొంపల్లి అనిత, లవణం శృతి తదితరులు పాల్గొన్నారు.

**నూతనకల్ :** శ్రీరామ జన్మభూమి అయోధ్యలో పూజలు నిర్వహించిన అక్షింతలు ఆదివారం మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామానికి చేరుకున్నాయి. ఈ సందర్భంగా సర్పంచ్ గుర్రం సత్యనారాయణ ఆధ్వర్యంలో గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గ్రామంలో ఇంటింటికి వితరణ చేశారు. భక్తులంతా శ్రీరాముని అక్షింతలు గ్రామానికి చేరుకోవడంతో ఇల్లలో ప్రత్యేక పూజలు చేసి ఇంటికి వచ్చిన అక్షింతలను స్వీకరించి తమ జన్మ ధన్యమైనట్లుగా భావించారు.గ్రామంలో అక్షింతలను పంచుతున్న సమయంలో ఊరేగింపుగా వెళ్లిన భక్తులంతా జైశ్రీరామ్, జైశ్రీరామ్,జయ రామ,జయ జయ రామ అంటూ భక్త నినాదాలు ఇవ్వడంతో ఊరంతా శ్రీరామ నామస్మరణతో మారుమ్రోగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గాడుదుల రజిత లింగరాజు, వార్డు సభ్యులు శీలం నారాయణ, నారగాని యాక స్వామి, గౌడ చర్ల లింగయ్య,



నాయకులు జలగం యోగానందం, లింగాల రామచంద్రయ్య, లింగాల వెంకన్న, పసుల రవి యాదవ్, పసుల లింగయ్య, పసుల అవిలయ్య,అనంతుల నాగలింగం, కోడి మల్లయ్య, ఇంజమూరి అప్పయ్య, పురోహితులు ఆమంచి ఉపేందర్, నారగాని రాజేష్, అనంతుల సత్తయ్య, గుండా భరత్ తదితరులు పాల్గొన్నారు.

**వలిగొండ :** అయోధ్య రామాలయంలో శ్రీ రామచంద్రమూర్తి ప్రాణ ప్రతిష్ట



సందర్భంగా అయోధ్య నుండి శ్రీ రామచంద్ర మూర్తి ప్రసాదంగా దేశంలోని ప్రతి గ్రామానికి రామాలయ అక్షింతలు చేరుకున్నాయి. అలాగే చాలా గ్రామాలలో వితరణ కూడా ప్రారంభం అయ్యింది. మన వలిగొండ మండలంలో కూడా రామాలయం నుండి మన మండల కేంద్రంలో ఆదివారం ఇంటి ఇంటికి తిరుగుతూ అక్షింతలు వితరణ కార్యక్రమం మొదలు పెట్టటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ బోళ్ల లలిత శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దంతూరి సత్తయ్య గౌడ్, సిలోజు శ్రీరాములు, రాచకొండ కృష్ణ, భచ్చు శ్రీనివాస్, మారోజు అనిల్ కుమార్, అప్పిషెట్టి సంతోష్, చీకటి మల్ల హరిబాబు, రేగురి అమరేందర్, బుంగమట్ల మహేష్, మైసోల్ల మత్యగిరి, గోద శ్రీనివాస్, షీలా పాండు, అభిరామ్ హిందూ సంఘం నాయకులు బందువులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేతుల మీదుగా నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలు ఆవిష్కరణ



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ఎస్‌టియుటిఎస్ రాష్ట్ర ఉపాధ్యాయసంఘం 2024 నూతన సంవత్సర క్యాలెండరు, డైరీలను ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేతుల మీదుగా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు యాదాద్రి భోనగిరి జిల్లా అధ్యక్షులు కల్లూరి రమేష్, ప్రధాన కార్యదర్శి దేవులపల్లి గణేశం, కలీముద్దీన్, ఇండ్ల శ్రీనివాస్, బకనగారి జంగయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, ప్రమోషన్లు, బదిలీలు చేపట్టాలని, స్వీపర్ స్కావెంజర్‌లను నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, బండి జంగమ్మ, చెక్క వెంకటేష్, బబ్బురి శ్రీధర్ పాల్గొన్నారు.

# రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు బెల్లంకొండ రామచందర్ గౌడ్

హుజూర్‌నగర్, మేజర్‌న్యూస్ ః రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలను ఈనెల 11నుండి 14 వ తేదీ వరకు సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో నిర్వహించే క్రీడా పోటీల జట్టు ఎంపికలను ఆదివారం సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల నందు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు బెల్లంకొండ రామచందర్ గౌడ్ అధ్యక్షతన కబడ్డీ



జట్టు ఎంపికలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి నిజాముద్దీన్ హాజరై ప్రారంభించారు. జిల్లా వ్యాప్తంగా 150 మంది కబడ్డీ క్రీడాకారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ లాల్ మదార్, ఇమామ్, గడ్డం వెంకటేశ్వర్లు, సీనియర్ జాతీయ స్థాయి క్రీడాకారులు దేవరం రవీందర్ రెడ్డి, సహాయ కార్యదర్శి కస్తాల సునీల్ కుమార్, రాములు, మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రజక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



చిట్యాల, మేజర్‌న్యూస్ : చేతి వృత్తిదారులంతా ఐక్యంగా ఉన్నప్పుడే వారి సమస్యలు పరిష్కారం అవుతాయని చిట్యాల మాజీ సర్పంచ్ జిట్ట నగేష్ అన్నారు. చిట్యాల మండల కేంద్రంలో ఆదివారం నాడు తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్లను వివిధ వృత్తిదారులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ చేతివృత్తి దారులకు ఆర్థికంగా సహాయ సహకారాలు అందించవలసిన బాధ్యత పాలక పక్షాలపై ఉన్నదని అన్నారు. సమస్యల పరిష్కారం కోసం చేతివృత్తిదారులంతా సంఘటితం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య, రజకవృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు ఐతరాజు యాదయ్య, నాగయ్య, నలపరాజు శేఖర్, తీగల కృష్ణయ్య, అమరోజు రాములు, వెలిమినేటి అంజయ్య, సైదులు, ఐతరాజు శంకర్, సైదులు పాల్గొన్నారు.

# 42.1 కిలోమీటర్ల ఫుల్ మార్తన్ రన్ పూర్తిచేసిన దుబ్బ కిషన్




వలిగొండ, మేజర్‌న్యూస్ : రాచకొండ ఇనిస్ట్యూట్ టీం మేడిపల్లి హైదరాబాద్ కోచ్ ప్రభాకర్ ఆధ్వర్యంలో మార్తాన్ రన్ 2024 నిర్వహించారు. ఈ రన్ 42.1 కిలోమీటర్లు ఘట్కేసర్ ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్ నుండీ హాయత్ నగర్ వరకు ఉదయం 6గంటలకు జరిగింది. ఈ మార్తాన్ రన్‌లో హైదరాబాద్ ఇంటలిజెన్స్ ఐసిసిసి ఆఫీసులో ఇన్స్‌పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న వలిగొండ మండలం పొద్దుటూరు గ్రామానికి చెందిన దుబ్బ కిషన్ పాల్గొని 42.2 కిలోమీటర్ల పరుగును 4 గంటల22 నిమిషాలలో పూర్తి చేసి విజయం సాధించారు ఆయనకు పరుగు అంటే ప్రాణం ఒక వైపు విధులు నిర్వహిస్తూనే ఈ పరుగు పందెలలో పాల్గొంటారు ఆయనతో పాటు, మిత్రులు వలిగొండ గ్రామానికి చెందిన శ్రీశైలం 42.2కి. మీ, నాగారం గ్రామానికి చెందిన కట్టా శేఖర్ 21.2కి. మీ ఆఫ్ మార్తాన్ పరుగు పూర్తిచేసి విజయం సాధించారు. వీరికి అధికారులు స్నేహితులు శ్రేయోభిలాషులు, అభినందనలు తెలియజేశారు.

# ఆటో బోల్తా ఇద్దరికీ తీవ్ర గాయాలు

చిట్యాల, మేజర్‌న్యూస్ : రోజువారి కూలీలు ఆదివారం పని ముగించుకొని టిఎస్ 34 టి 4985 గల ఆటోలో గుండ్రంపల్లి గ్రామానికి తిరిగి వెళుతుండగా గ్రామ శివారులో జేబీ వెంచర్ వద్ద జింకల బొమ్మ సర్కిల్ దగ్గర్లో చేరుకోగానే ఆటో డ్రైవర్ నరసింహ అతివేగంగా అజాగ్రత్తగా నడపడంతో అదుపుతప్పి ఆటో రోడ్డు పక్కన పల్టి కొట్టడం జరిగింది. ఆటోలో ప్రయాణిస్తున్న 13 మంది కూలీలలో ఇద్దరికీ మాలిగా దివ్య, బత్తుల అండాలకు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం చౌటుప్పల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. ఆటోలో ప్రయాణిస్తున్న భవాని భర్త రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఇరుగు రవికుమార్ తెలిపారు.

# కోదాడలో అర్ధరాత్రి ఘర్షణ



కోదాడ, మేజర్ న్యూస్ : కోదాడలో అర్ధరా త్రి ఘర్షణ చోటుచేసుకుంది. హుజూర్ నగర్ రోడ్డులో పక్కపక్కనే రెండు దాబాలు నిర్వహిస్తు న్నారు. ఒక దాబాలో పనిచేసే వంట మాస్టర్ కూమార్తె బర్త్ వేడుకలు జరుగుతున్నాయి. ఈ వేడుకకు పక్క దాబాలో పనిచేసే వంట మాస్టర్ హాజరయ్యాడు. ఈక్రమంలో మొదలైన వివాదం చినికి చినికి ఘర్షణకు దారితీసింది. అర్ధరాత్రి ఇరువర్గాలు ఒకరిపై ఒకరు కర్రలు, ఖాళీ బీర్ బాటిల్స్‌తో దాడులు చేసుకోవడంతో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. పట్టణంలో పలుచోట్ల ఫ్యామిలీ దాబాలు అని పేర్లు పెట్టుకోవడం, సమయ పాలన లేకుండా నిర్వహించడం, రూల్స్‌కి విరుద్ధంగా మద్యం అందుబాటులో ఉంటుందని పలువురు ఆరోపిస్తున్నారు. పట్టణ ప్రజల ప్రశాంత జీవనానికి భంగం కలిగిస్తున్న వారిపై అధికారులు ఇప్పటికైనా శ్రద్ధ పెట్టాలని కోరుతున్నారు.

## రంభపురి జగద్గురువుల

# 68వ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న బీర్ల ఐలయ్య







యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ఆదివారం శ్రీమద్ రంభాపురి జగద్గురువుల 68వ జన్మదినోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య గారు హాజరయ్యారు. జన్మదిన వేడుకలు ఆలేరు మండలం, కొలనుపాక గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఈశ్వర్ ఖండ్రే గారు కర్ణాటక ప్రభుత్వ అటవీశాఖ మంత్రి, భువనగిరి ఏమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఎంపీపీ అశోక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీర్లఐలయ్య మాట్లాడుతూ కొలనుపాక ప్రాంతాన్ని, ఈ ఆలయాలను కూడా అభివృద్ధి చేస్తామని అన్నారు.ఇక్కడ ఆలయాలు అభివృద్ధి జరిగితే స్థానిక ప్రజలకు ఉపాధి కలుగుతుందని ఆ దేవుడి ఆశీర్వాదం ఉంటుందని బీర్ల ఐలయ్య తెలిపారు.

# పాదయాత్రకు సంఘీభావం తెలిపిన తుర్కపల్లి కాంగ్రెస్ నాయకులు



వలిగొండ, మేజర్‌న్యూస్ : భువనగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి భువనగిరి శాసనసభ్యులుగా విజయం సాధించిన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు గంగాపురం సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో వలిగొండ నుండి శ్రీశైలం మల్లికార్జున స్వామి ఆలయం వరకు పాదయాత్ర నిర్వహిస్తుండగా ఆదివారం తుర్కపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నోముల రవీందర్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరాముల మల్లేష్ పదవ వార్డ్ మెంబర్ మరి సత్యనారాయణ పల్సం గణేష్ పల్సం మత్స్యగిరి పాల్గొని పాదయాత్ర నిర్వహిస్తున్న బత్తిని నగేష్ గౌడ్ గంగాపురం లక్ష్మీనరసింహస్వామి గుండాల సాయి తదితరులకు సంఘీభావం తెలియజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# మౌన యుద్ధం మనిషి మిన్న

తిప్పర్తి, మేజర్‌న్యూస్ ః మనిషికన్నా మనిషి మాటకున్న విలువ మిన్న మనుషుల మధ్య మాటలకున్న విలువ మరీ మిన్న మనుషుల మధ్య మాట కరువైనపుడు శ్మశాన నిశ్శబ్దం రాజ్యమేలుతుందిపభ్రుత్వానికీ ప్రజలకూ మధ్య మాట కరువైనవుడు రాజ్యమే ఒక శ్మశానాన్ని తలపిస్తుంది- అవును! ఇప్పుడు కాశ్మీర్‌లో అదే జరుగుతోంది. ఉగ్రవాదానికి-కేంద్రానికి మధ్య అంటూ మొదలైన యుద్ధం ఇప్పుడు కేంద్ర పాలక పార్టీకి - కాశ్మీర్‌లోని ప్రజాస్వామ్య పార్టీలకూ మధ్య కేంద్రీకృా ఎతమైంది. ఫలితంగా కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రులు ముగ్గురూ చెరసాలలో మగ్గుతున్నారు. భారతదేశ చరిత్రలో కనీవినీ ఎరుగుని విపరీతమిది. తలచుకుంటేనే వొళ్లంతా జలదరించే అనూహ్యమైన అప్రజాస్వామిక పరిణామమిది. మరీ ముఖ్యంగా భారతదేశ జాతీయజెండా కాశ్మీర్‌లో సగర్వంగా ఎగిరేందుకు జీవితాంతం చావుకు ఎదురీది శ్రమించిన 81ఏండ్ల కురువృాఎద్ధుడు, మాజీ ముఖ్యమంత్రి ఫరూఖ్ అబ్దుల్లాను అరెస్టు చేయడం. ఫరూఖ్ అబ్దుల్లా విషయంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు పరమ దుర్మార్గమైనది. ఆర్టికల్ 370ని రద్దు చేసిన ఆగస్టు 5 నుంచే ఫరూఖ్‌ను గృాఎహనిర్బంధంలో ఉంచారు. ఆగస్టు 6న కేంద్ర హౌం మంత్రి అమిత్ షా పార్లమెంటులో ప్రసంగిస్తూ ఫరూఖ్‌ను అరెస్టు చేయడం కానీ, నిర్బంధంలోకి తీసుకోవడం కానీ జరగలేదని నిస్సిగ్గుగా పచ్చి అబద్ధమాడారు. దీంతో తమిళనాడుకు చెందిన ఎండీఎంకే నేత వైగో ఫరూఖ్ ఎక్కడున్నారో చెప్పాలంటూ సుప్రీం కోర్టులో హెబియస్ కార్పస్ పిటీషన్ దాఖలు చేయడంతో ఆయనను అరెస్టు చేసినట్టు ప్రకటించారు.

సీపీఐ(ఎం) మాజీ ఎమ్మెల్యే తరిగామితో సహా కాంగ్రెస్, నేషనల్ కాంగ్రెస్, పీవుల్స్‌డెమోక్రటిక్ ఫ్రంట్.. పార్లమెంటరీ ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములైన పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలంతా ఇప్పుడు నిర్బంధంలో మగ్గుతున్నారు. ఇన్నాళ్ళూ కాశ్మీర్ ప్రజల గొంతుకగా ఉన్నవారు, వేర్పాటువాదుల నుంచి పొంచి ఉన్న ముప్పుకు బెదరకుండా పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని కాపాడిన వాళ్ళంతా జైళ్ళల్లో మగ్గుతున్నప్పుడు ఇక అక్కడ రాజకీయ ప్రక్రియకు తావెక్కడిది? దశాబ్దాలుగా రగులుతూ ఉన్న కాశ్మీర్ సమస్యను చర్చల ద్వారా పరిష్కరించుకునేందుకు వీలెక్కడిది? అంటే, కేంద్ర ప్రభుత్వం కాశ్మీర్ సమస్యను చర్చల ద్వారా పరిష్కరించేందుకు సిద్ధంగా లేదని మనకు అర్థమవుతున్న అంశం. మరి, రాజకీయ ప్రక్రియకు పూర్తిగా తలుపులు మూసేసిన కేంద్రం ఇప్పుడు అక్కడ ఏమి చేయబోతోంది? మాటలకు (చర్చలకు) మార్గం మూసేసిన తరువాత ఏమి జరుగుతుంది? మరింతగా నిర్బంధం పెరుగుతుంది. మరిన్ని వేలమందిని జైళ్ళల్లో కుక్కేస్తారు. కాశ్మీర్‌లో జైళ్ళు చాలకపోతే దేశంలోని జైళ్ళన్నిటికీ కాశ్మీరీయులను తరలిస్తారు. నిజానికి ఇప్పటికే ఆ తరలింపు మొదలయ్యింది. ఇంటికొక్కరు, ఆ ఇంటిని పోషించాల్సిన అవసరం, శక్తి ఉన్నవాళ్ళు ఇంటికి దూరమైన తరువాత ఆ కుటుంబం, కుటుంబానికి దూరమై జైలులో ఉన్న వ్యక్తి డీలా పడిపోతాడనీ, తీవ్ర నిరాశలో, నైరాశ్యంలో కూరుకు పోతారనీ, ఎంత ప్రతిఘటించినా వ్యర్థం, అత్యంత బలమైన రాజ్యంతో ఢకోని తాము అనుకున్నది సాధించడం అసాధ్యమన్న నిర్ణయానికి వచ్చి సర్కారుతో రాజీ పడతారనీ, ఉన్న దాంతో సర్దుకుపోవడం అలవర్చుకుని అణగిమణగి పడిఉంటారనీ.. కేంద్రంలోని కాషాయ ప్రభుత్వం భావిస్తోంది. ఒక్కమాటలో చెప్పాలంటే కేంద్రంలోని బీజేపీ సర్కార్ కాశ్మీర్ ప్రజలపై మానసిక యుద్ధం చేస్తున్నదిప్పుడు. చుట్టూ నిశ్శబ్దాన్ని నింపి, నిశ్శబ్దంలో జనాన్ని నింపి, ఆ మాటలు లేని మౌన జీవితంతో జనం విసిగివేసారిపోయేలా చేసి లొంగదీసుకోవాలని చూస్తోంది.

కాశ్మీర్‌లో కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు పూర్తిగా సమర్థనీయమని సాక్షాత్తూ సుప్రీంకోర్టు ప్రకటించిన తరువాత ఇక ప్రజలకు ప్రత్యామ్నాయం ఎక్కడిది? తమకు జరుగుతున్న అన్యాయాన్ని, తమపై జరుగుతున్న దౌర్జన్యాన్ని జనం ఎక్కడికెళ్లి విన్నవించుకోవాలి? తమకు న్యాయం జరిగేలా చూడాలని ఎవరిని వేడుకోవాలి? అలా విన్నవించుకునే, వేడుకునే అవకాశం లేకుండా చేయడమే నరేంద్ర మోడీ సర్కారు ఎత్తుగడ. ప్రత్యామ్నాయం కోల్పోయిన జనం అనివార్యంగా తాము చెప్పినట్టు వింటారని, తమ కాళ్ల చెంత పడి ఉంటారనీ కమలనాథుల నమ్మకం.

నిజమే! లోపల రగులుతున్న అగ్నిపర్వతం కూడా బద్దలయ్యే వరకూ పైకి ప్రశాంతంగానే కనిపిస్తుంది. అంతమాత్రాన అది బద్దలయ్యేవరకు తనలోపల ఉన్న గుణాన్ని కోల్పోయినట్టు కాదు. ప్రజలూ అంతే. జీవితం తమలో రగిలించిన తిరుగుబాటు తత్వాన్ని ఆశయం సిద్ధించేంత వరకూ అస్సలు కోల్పోరు. ప్రతికూల పరిస్థితుల ప్రభావంతో లోలోన అణచుకుంటారు. అదనుచూసి అగ్నిపర్వతమై బద్ధలవుతారు.

# నిజాయితీ నిరూపించుకోవాలి

మిర్యాలగూడ, మేజర్‌న్యూస్ ః యురేనియం తవ్వకాలపై ముఖ్యమంత్రి మూడ్రోజుల క్రితం నోరు విప్పారు. నల్లమలలోనే కాదు రాష్ట్రంలో ఎక్కడా యురేనియం తవ్వకాలకు అనుమతీయబోమని స్పష్టం చేశారు. ఈ మేరకు రాష్ట్ర ఉభయసభల్లో ఏకవాక్య తీర్మానాన్ని ఆమోదించారు. ఈ సందర్భంగా సీఎం మరో అంశాన్ని ప్రస్తావిస్తూ ప్రత్యేకరాష్ట్రం ఏర్పడ్డనాటి నుంచీ ఎవరికీ, ఏవిధమైన అనుమతులూ యివ్వలేదన్నారు. ఇక మీదట ఇవ్వబో మనీ తెలిపారు. ఆలస్యంగానైనా సీఎం స్పందించడం, ప్రభుత్వ వైఖరి చెప్పడం శుభపరిణామం. రాష్ట్రాన్ని చుట్టు ముట్టిన యురేనియం ముప్పుపై పోరు చేస్తున్న జనావళికి ఈ పరిణామాలు నైతికబలాన్నిస్తాయ నడంలో సందేహం లేదు. అదే సందర్భంలో ఇక అంతా రాష్ట్ర సర్కారే చూసుకుంటుందిలే.. అనే భ్రమలూ అక్కర్లేదని పర్యావరణ వేత్తలూ రాజకీయ విశ్లేషకులూ హెచ్చరిస్తున్నారు. అందుకని ఇప్పటికిప్పుడే ప్రభుత్వాన్ని అనుమానించలేం. కానీ ఆ వైపు సర్కారు నుంచి ఆచరణాత్మక అడుగులు అవసరం. ఈ ప్రకటనలకు మూడ్రోజుల ముందూ తర్వాతా కేంద్రం తన పని తాను చేసుకుపోతూనే ఉన్నది. 'సేవ్ నల్లమల' పేరుతో బయటా, సోషల్‌మీడియా వేదికగానూ వ్యక్తమవుతున్న నిరసనలను ఖాతరు చేయడం లేదు. అందుకు రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థలు(అటవీ, పర్యావరణ, మైనింగ్) అవసరమైన సాయం చేస్తూనే ఉన్నాయి. సమస్య రాష్ట్రమంతా రగులుతున్న ఈ దశలో ముఖ్యమంత్రికి తెలియకుండా ఈ పని జరుగుతున్నదనుకోలేం. ఉభయ సభల్లో ఏకగ్రీవ తీర్మానం చేసిన రోజు కూడా యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (యూసీఐఎల్) బృాఎందం అధికారులు నాగర్‌కర్నూల్ సందర్శించారు. స్వయంగా యూసీఐఎల్ లోగోతో ఉన్న వాహనంలోనే ఢిల్లీ నుంచి అధికారులు ఇక్కడ కాలుమోపారు. అటకాయించి నిలదీసిన ఆందోళనకారులకు, ప్రశ్నించిన మీడియాకు మాత్రం మొక్కలు, తొక్కలకోసమొచ్చామని బుకాయించారు. ఆయుర్వేద మందుల తయారీకవసరమయ్యే మొక్కల పరిశీలన, పరిశోధనలు చేస్తున్నట్టు నమ్మబలికారు. ఆ మరుసటి రోజు కూడా ఈ ప్రాంతంలో కేంద్రానికి చెందిన ఓ హెలికాప్టర్ ఏరియల్ సర్వే చేసిందని స్థానికులు చెబుతున్నారు. వెయ్యిమీటర్ల లోతులో వేసిన బోర్ల నుంచి నీళ్లూ మట్టి నమూనాలు సేకరిస్తున్నారు. భూ సేకరణకు రహస్య సర్వేలు కొనసాగుతూనే ఉన్నాయి.

కేంద్రం నిరంకుశంగా వ్యవహరిస్తున్నదని, ఏకపక్షంగా పోతున్నదని ఐదేండ్ల పాలనలో అర్థమైంది. రాజ్యాంగ వ్యవస్థల్ని నిర్వీర్యం చేసింది. కార్పొరేట్ అనుకూల విధానాలను మరింత వేగంగా అమలు చేసింది. ఫలితంగానే దేశ ప్రజలు నేడు మాంద్యంలోకి నెట్టబడ్డారు. తాజాగా యురేనియం తవ్వకాలూ వారి ప్రయోజనాల కోసమేనని ప్రజలూ రాష్ట్ర ప్రభుత్వమూ గ్రహించాలి. భూమి లోపల ఉన్న ఈ అణుధార్మిక పదార్థం ఓసారి బయటకొస్తే సంభవించే ముప్పును ఎవ్వరూ ఆపలేరు. యురేనియం అనుభవాలను ప్రత్యక్షంగా చవిచూసిన ధనిక దేశాలు వాటి తవ్వకాల నుంచి క్రమంగా తప్పుకుంటున్నాయి. అగ్రరాజ్యం అమెరికా కూడా 1982 తర్వాత ఈ తవ్వకాలను దాదావు నిలిపేసింది. తవ్వకాలకు వ్యతిరేకంగా ఆ దేశంలో పెద్దఎత్తున ఉద్యమాలూ సాగాయి. ఈ నేపథ్యంలో ధనిక దేశాలు యురేనియంతో నడుస్తున్న అణువిద్యుత్ కేంద్రాలను మూసేశాయి. అభివృాఎద్ధి చెందుతున్న దేశాల్లో దాని వినియోగం పెంచడం ద్వారా తమ అవసరాలు తీర్చుకోవాలని భావిస్తున్నారు. బహుళజాతి సంస్థలు, బడాకార్పొరేట్ల సేవలో తరిస్తున్న మన పాలకులు అందుకు జీ హుజూర్ అంటున్నారు. మన ప్రజలను బలిపశువులను చేసి మరీ దేశ ప్రయోజనాలు తాకట్టు పెడుతున్నారు. ఇందులో మోడీ ముందున్నారు. ఆ విధానాల దుష్ఫలితాలు మనం అనుభవిస్తూనే ఉన్నాం. కేంద్రం నియంత పాలనకు బోలెడు సాక్ష్యాలు మన కండ్లముందే ఉన్నాయి. కాశ్మీర్‌లో 370 ఆర్టికల్ రద్దు చేసిన తీరు దేశ ప్రజలకు తెలుసు. ప్రజాభీష్టం మేరకే ఈ నిర్ణయం తీసుకున్నామని చెబుతూనే వేలాదిమంది సాయుధులతో ప్రజా తిరుగుబాట్లను అణిచింది. ప్రజాస్వామ్య దేశంలో సైనికపాలన సాగిస్తున్నది. ఈ ఉదంతాలు దేన్ని తెలియజేస్తున్నాయి?

రేపు నల్లమల కేంద్రంగా సాగుతున్న యురేనియం తవ్వకాల కోసమూ ఈ చర్యలకు పోదని అనుకోలేం. కాబట్టి ప్రజలూ ప్రభుత్వం అప్రమత్తం కావాలి. ఇన్నాళ్లూ బీజేపీతో ఏ బంధం కొనసాగినా ఈ విపత్కర స్థితిలో మాత్రం తమను గెలిపించిన ప్రజలు, రాష్ట్ర ప్రయోజనాలే ప్రాధాన్యం కావాలి. కేవలం ప్రకటనలతో కేంద్రం లొంగదు. ప్రత్యక్ష కార్యాచరణకు దిగాలి. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన అన్ని అనుమతులూ రద్దు చేయాలి. వెంటనే అఖిలపక్ష సమావేశం నిర్వహించాలి. సమస్య కేవలం చెంచులదో, నల్లమలవాసులదో మాత్రమే కాదు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని 9కోట్ల మంది ప్రజల జీవన్మరణ సమస్య. రాష్ట్రం కేంద్ర సర్కారును ప్రత్యక్షంగా ఢకోనాలి. సుప్రీంకోర్టు తీర్పుతో 2013లో ఒడిస్సాలో 'వేదాంత' చేపట్టిన బాక్సైట్ తవ్వకాలకు వ్యతిరేకంగా సాగిన ఉద్యమానికి అక్కడి సర్కారు దిగొచ్చింది. స్వయంగా ప్రజాభిప్రాయసేకరణ జరిపింది.

## ఉదిత స్వచ్ఛంద సంస్థ భువనగిరి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



యాదాద్రి భువనగిరి, మేజర్‌న్యూస్ ః ఉదిత కంప్యూటర్ - టైలరింగ్ శిక్షణ భువనగిరి కేంద్రంలో సంక్రాంతి సంబరాల భాగంలో ముగ్గుల (రంగేళి) పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి శ్రీ బోయలపల్లి నరసింహారెడ్డి, శ్రీ గూడూరు సహజానంద రెడ్డి సహకారంతో వారి అమ్మగారి జ్ఞాపకార్థంగా ముగ్గుల పోటీ నిర్వహించడం జరిగింది. ఈ ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు అందజేయడం జరిగింది. కావలి, ఉమా మొదటి బహుమతి, సంగి సునీత రెండో బహుమతి, భాను శ్రీ మూడో బహుమతి గె లుపొందారు. అలాగే ఈ పోటీలో పాల్గొన్న వారందరికీ కూడా బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉదిత ఇండస్ట్రియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు శ్రీమతి శ్రీ పాశం రేశ జనార్ధన్, డైరెక్టర్లు శ్రీమతి శ్రీ చేగురి జయమ్మ, రమణ వాసు,సెంటర్ మేనేజర్లు రాంపల్లి, ప్రవీణ్, విశ్వనాధ్, టీచర్లు కుంభం సుజాత, ప్రశాంతి,విజయ పాల్గొన్నారు.

## తెలంగాణ ఫిషరీస్ సొసైటీ జిల్లా కన్వీనర్‌గా మత్స్యగిరి




మోత్కూర్, మేజర్‌న్యూస్ ః హైదరాబాద్ రెడ్ హిల్స్‌లో ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆడిటోరియం లో తెలంగాణ ఫిషరీస్ సొసైటీ ఆవిర్భావ సభలో తెలంగాణ ఫిషరీస్ సొసైటీ జిల్లా కన్వీనర్ గా మోత్కూర్ మత్స్య పారిశ్రామిక సొసైటీ ప్రధాన కార్యదర్శి కోమటి మత్స్యగిరి ముదిరాజ్ ను నియమిస్తూ ఫిషరీస్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు పిట్టల రవీందర్ నియామక ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా కోమటి మత్స్యగిరి మాట్లాడుతూ త్వరలోనే జిల్లాలోని అన్ని మండలాల్లో నూతన కమిటీల ఏర్పాటు, మహిళా సొసైటీల ఏర్పాటులో తన వంతు కృషి చేస్తానని తనపై నమ్మకంతో ఇచ్చిన ఈ బాధ్యతను పూర్తి స్థాయిలో నెరవేరుస్తానని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఫిషరీస్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు పిట్టల రవీందర్, సొసైటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈటల వెంకటేశ్వర్లు కు కోమటి మత్స్యగిరి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## గుండాల మండలంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

గుండాల, మేజర్‌న్యూస్ ః మన తెలంగాణ గుండాల మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2005-2006 సంవత్సరం సీతారాంపురం గ్రామంలో పూర్వ విద్యార్థుల సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాటి విద్యార్థులు నేడు పాఠశాలలో కలుసుకొని చదువుకున్న తరగతి గదులు కూర్చున్న ప్రదేశాలు బోధించిన ఉపాధ్యాయుల సమక్షంలో ఆడుతూ పాడుతూ ఘనంగా కార్యక్రమం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మోత్కూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తీపి రెడ్డి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ నాటి విద్యార్థులు ఈ పాఠశాలలో చదువుకొని పుట్టి పెరిగిన గ్రామం, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను మరువకుండా వారి వారి స్థాయిలో స్థిరపడి ఈ పాఠశాలకు, పుట్టి పెరిగిన



గ్రామానికి, ప్రజలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. తోటి విద్యార్థులు ఉపాధ్యాయులు నీ పక్కనే ఉన్న ఎవరికైనా ఎలాంటి ఆపద ఉన్న నేనున్నానంటూ ఆర్థిక సాయం అందించి కాపాడుకోవాల్సిన బాధ్యత మీ అందరిపై ఉందని అన్నారు. అనంతరం విద్యార్థులు చదువు చెప్పిన ఉపాధ్యాయులను మెమంటూ, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నయీమ్ అహ్మద్ సీతారాంపురం ప్రధానోపాధ్యాయుడు పి.లింగస్వామి, ఉపాధ్యాయులు అరవిందు రాయుడు, నరసింహ చారి, శ్రీపతి, నరేందర్, వెంపటి రమేష్, వెంకట్‌రెడ్డి, విద్యార్థులు మధు, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్‌యుఐ నాయకులకు నామినేటెడ్ పదవులు కల్పించి ఆదుకోవాలి




నూతనకల్, మేజర్‌న్యూస్ : గత తొమ్మిదేళ్లు అధికారంలో లేకున్నా కాంగ్రెస్ బలోపేతానికి కష్ట నష్టాలు ఎదుర్కొని అహర్నిశలు కృషి చేశామని నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎన్ఎస్‌యుఐ నాయకులకు నామినేటెడ్ పదవులు కల్పించాలని ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు ఉప్పుల మురళి కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని కోరారు. ఆదివారం మండల కేంద్రంలో మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అరాచకాలు, ఆగడాలు తట్టుకొని, ఎన్నో తపుడు కేసులు బనాయించిన కానీ వాటిని ఎదుర్కొని కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన ఎన్ఎస్‌యుఐ నాయకులకి రాష్ట్ర స్థాయి నుంచి గ్రామ స్థాయి వరుకు రాష్ట్ర ప్రభుత్వ నామినేటెడ్ పదవిలో యువతకు సముచితమైన స్థానం కల్పించి యువతను ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల కోఆర్డినేటర్ మరికంటి అశోక్, ముత్యం ప్రసాద్, లింగంపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు పంతం సాయి, గుండాల ప్రశాంత్, బొడ్డుపల్లి సందీప్, మడ్డి శ్రావణ్, మణికుమార్, గోపి, మహేష్, సాయి, వేణు, ప్రవీణ్, మండల నాయకులు పాల్గొన్నారు.

## క్రికెట్ లీగ్ అండర్ 23కి సెలెక్ట్ అయిన పాకాల మధును సన్మానించిన వేముల వీరేశం

చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామానికి చెందిన పాకాల మధు యంగ్ స్టార్ క్రికెట్ లీగ్ తెలంగాణ అండర్ 23 స్టేట్ మ్యాచ్ కు సెలెక్ట్ ఐనా సందర్భంగా నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశంను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఎమ్మెల్యే అండర్ 23కి సెలెక్ట్ కావడం అభినందనీయమని మధును శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కోనేటి యాదగిరి చేరుకసైదులు బొడ్డు శ్రీను పట్ల జనార్ధన్ పాల్గొన్నారు.



## జిల్లా రైస్ మిల్లర్స్ అధ్యక్షుడిని పరామర్శించిన బుసిరెడ్డి పాండురంగారెడ్డి



హాలియా, మేజర్‌న్యూస్ : నాగార్జునసాగర్ నియోజకవర్గం, అనుముల మండలం, హాలియ మున్సిపాలిటీ నందు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చిట్టిపోలు యాదగిరిని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి పరామర్శించారు. ఆదివారం హాలియాలోని చిట్టిపోలు యాదగిరి ఇంటికి వెళ్లిన బుసిరెడ్డి పాండురంగారెడ్డి ఇటీవల మృతి చెందిన యాదగిరి తల్లి రాములమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం యాదగిరి కుటుంబ సభ్యులకు బుసిరెడ్డి పాండురంగారెడ్డి సంతాపాన్ని వ్యక్తం చేశారు. తదనంతరం యాదగిరి బుసిరెడ్డి పాండురంగారెడ్డికి, దిలీప్ రెడ్డికి మెమెంటో ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, నెల్లికల్లు సర్పంచ్ జనార్ధన్ రెడ్డి, మాజీ కోఆపరేటివ్ నాగెండ్ల కృష్ణారెడ్డి, చింతలూరి రవి, శ్రీనాథ్, ఇస్రం లింగస్వామి, అనుముల కోటేష్, గడ్డం సజ్జన్, అబ్దుల్ కరీం, పాతనబోయిన కోటయ్య పాల్గొన్నారు.

## వేగ నిరోధకాలు ఏర్పాటు చేయాలి - సీపీఎం



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : పట్టణంలోని మేళ్ల దుప్పలపల్లి రోడ్ లో స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య కోరారు. ఆదివారం 7,8 వార్డుల సిపిఎం శాఖా సమావేశం చైతన్యనగర్‌లో జరిగింది. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ దేవరకొండ రోడ్డు నుండి మేలదుప్పలపల్లి రోడ్డు లో దేవాలయం, సెంట్ జోసెఫ్ స్కూల్, లెప్రసి హాస్పిటల్ ఉన్నందున స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని గతంలో ఆర్ అండ్ బి అధికారులకు మున్సిపల్ అధికారులకు వినతి పత్రాలు సమర్పించామని తెలిపారు. హాస్పిటల్, దేవాలయం, స్కూలు ఉండడంతో ఎప్పుడూ జనం రద్దీతో ఉంటుందని గతంలో ప్రమాదాలు జరిగాయని గుర్తు చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వం చేపట్టిన అభయ హస్తం సంక్షేమ పథకాలు విచారణల పేరుతో కాలయాపన చేయకుండా వెంటనే అమలు జరిగే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఎం 7,8 వార్డుల శాఖ కార్యదర్శి మారగొని నగేష్,శాఖ సభ్యులు షేక్ మహబుబ్ అలీ, చింతల శోభన్, ఉంగరాల సైదులు, మారగొని యాదయ్య, మారేపల్లి సత్తయ్య, రహీమ్, శేఖర్, శివ పాల్గొన్నారు.

## బత్తిని మహేశ్వరి మృతదేహానికి నివాళులర్పించిన చిరుమర్తి

రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని లక్ష్మాపురం గ్రామ ఉపసర్పంచ్ బత్తిని మహేష్ గౌడ్ భార్య బత్తిని మహేశ్వరి అనారోగ్య కారణాలతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గ్రామానికి విచ్చేసి మహేశ్వరి మృతదేహాన్ని సందర్శించి మృత దేహంపై పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. చిరుమర్తి లింగయ్య, మహేశ్వరి ఇద్దరు చిన్న పిల్లల యొక్క యోగక్షేమాలు చూసుకుంటానని మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోష బోయిన మల్లేశం, గ్రామ సర్పంచ్ ఉప్పు ప్రకాష్, జనంపల్లి ఎంపీటీసీ సభ్యులు వేమవరం సుధీర్ బాబు, నాయకులు నీల దయాకర్, బత్తుల శంకరయ్య, ఎండి అమీర్, బత్తుల వెంకటేశం, పులిపలుపుల వీరస్వామి, జాడ సంతోష్, గర్దాస్ విక్రమ్, కొండల్ రెడ్డి, నోముల శంకర్, నల్ల సైదులు, నీల లింగయ్య, బత్తిని నాగరాజు, జడల శాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### భవన కార్మికులకు సియస్సి హెల్త్ కేర్ ఆధ్వర్యంలో

# ఉచిత వైద్య పరీక్షలు

### రాష్ట్ర కార్మిక శాఖ సౌజన్యంతో హుజూర్‌నగర్ పట్టణంలో భవన కార్మికులకు ఉచిత వైద్య పరీక్షలు







హుజూర్‌నగర్, మేజర్‌న్యూస్ ః భవన కార్మికులకు సియస్సి హెల్త్‌కేర్ ఆధ్వర్యంలో ఆదివారం హుజూర్‌నగర్ పట్టణంలోని టౌన్ హాల్‌లో ఉచిత వైద్య పరీక్షలు భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షతన సియస్సి హెల్త కేర్ జిల్లా కో ఆర్డినేటర్ జెల్లా తారక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు షేక్ సైదా, ఆర్‌ఎంపి, సిఎంపి నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్కే మన్సూర్ అలీ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మిక సంఘం నుండి లేబర్ కార్డు పొందిన కార్మికులందరూ ఉచితంగా షుగర్, కిడ్నీ, లివర్, బ్లడ్ గ్రూపింగ్, ఎలర్జీ, గుండె పరీక్ష, థైరాయిడ్, మల మూత్ర, వినికిడి పరీక్ష వంటి పరీక్షలు ఎన్నో చేసుకొని వైద్య సహాయం పొందవచ్చు. అని ఈ అవకాశాన్ని లేబర్ కార్డు కలిగిన కార్మికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. లేబర్ కార్డు లేకుండా ఉన్న కార్మికులకు కూడా వైద్య సేవలు పొందవచ్చని, లేబర్ కార్డు ఇన్సూరెన్స రీవెరిఫికేషన్ చేయించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో క్యాంపు కో ఆర్డినేటర్స్ ఎం శ్రీనివాస్, బి. రాకేష్, భవన నిర్మాణ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు బంకా శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శి వినాయకరావు, ఎల్లయ్య, పల్లపు వెంకటేశ్వర్లు, మన్నెం సైదులు, నరేష్, వైద్య టెక్నీషియన్, సిబ్బంది ప్రశాంత్, భరత్, నవీన్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేని కలిసిన ప్రజా వేగుల న్యాయ సేవా సమితి సభ్యులు

నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ ః నాగార్జునసాగర్ హిల్ కాలనీలో గల నాగార్జున సాగర్ శాసనసభ్యులు క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డిని కలిసిన సమాచార హక్కు ప్రజా వేగుల న్యాయ సేవా సమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు కన్నెకంటి క్రాంతి కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి తమ సంస్థ సభ్యులతో ఎమ్మెల్యేని సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన నాగార్జునసాగర్ శాసన సభ్యులు కుందూరు జైవీర్ రెడ్డికి తమ సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశాలను, తమ సంస్థ



సభ్యులను పరిచయం చేశారు. తాము చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను గిరిజనులకు చట్టాలపై అవగాహన కొరకు తాము జరుపుతున్న ప్రచార కార్యక్రమాల గురించి ఆయనకు వివరించారు. ఈ కార్యక్రమంలో గొట్టుముక్కల శివశంకరాచారి, కంచర్ల వెంటేశ్వర్లు, దాసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, గోరంట్ల శివరాం ప్రసాద్, జి. బద్రి, రావుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి తోడ్పడుతాయి



బొమ్మలరామారం, మేజర్‌న్యూస్ ; మండలంలోని యావపూర్ తండాలో క్రికెట్ టోర్నమెంట్‌ను పీఏసియస్ ఛైర్మన్ గూదె బాల్‌నర్సింహ, మండల టిఆర్ఎస్ అధ్యక్షులు పోలగౌని వెంకటేష్ ప్రారంభించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి తోడ్పడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో యవపూర్ సర్పంచ్ శ్రీనివాస్ నాయక్, తిమ్మాపూర్ ఎంపిటీసి సభ్యులు శ్రీహరినాయక్, క్రీడాకారులు పాల్గొన్నారు.

### ఉమ్మడి నల్లగొండ జిల్లా

# టిఎస్‌యుటిఎఫ్ మైనారిటీ గురుకుల కమిటీల ఎన్నిక

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : టీఎస్‌యుటిఎఫ్ మైనారిటీ గురుకుల నల్గొండ ఉమ్మడి జిల్లా ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం ఎన్నిక జిల్లా యుటిఎఫ్ ప్రధాన కార్యాలయంలో జరిగింది. మైనారిటీ గురుకుల విభాగం అధ్యక్షుడు రాంబాబు మాట్లాడుతూ జిల్లా కమిటీ నిర్మాణం ద్వారా స్థానిక బలంతో దశల వారి కార్యక్రమం చేపట్టి సమస్యల పరిష్కారానికి పోరాడుతామని తెలిపారు. కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, అతిధిగా పాల్గొని ఈ కమిటీ నిర్మాణంతో భవిష్యత్తు కార్యక్రమాలు, మైనార్టీ గురుకుల వ్యవస్థ ఇతర సొసైటీలు ఒకే గొడుగు తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ మహేష్, నరసింహ అన్ని జిలాల్లో సంఘ నిర్మాణ పనులు సమర్థవంతంగా నిర్వహించి ఉపాధ్యాయులు సమస్యల పరిష్కారానికి ముందుకు వెళతాం అని తెలిపారు. సమావేశ కార్యనిర్వహణ బాధ్యులు నిర్వహించిన ఐక్య గురుకులాల వేదిక కన్వీనర్ పయ్యావుల భరత్ ఉపాధ్యాయులపై తగ్గించి ఉద్యోగాలను మనస్ఫూర్తిగా చేసే విధంగా పరిస్థితులు కల్పించడం అధికారుల బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా మైనారిటీ గురుకుల విభాగంలో ఎన్నిక జరిగింది. ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులుగా బొళ్ళెం కృష్ణ మూర్తి, ప్రధాన కార్యదర్శిగా ఇ.ప్రసాద్, కోశాధికారిగా కోమటి రామకృష్ణ, ఉపాధ్యక్షుడుగా జ్యోతి బాబు, నూర్జహాన్, జిల్లా కార్యదర్శులుగా శంకర్, కె. రమాదేవి, అబ్దుల్ ముజీబ్, జంగయ్య, శ్వేత, అనిత, ఉమ్మడి జిల్లాలో ఉన్నటువంటి మూడు జిల్లాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు కోశాధికారుల నియామకం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు జి.క్రాంతి కుమార్, బొల్లం కృష్ణమూర్తి, జిల్లా సమన్వయ కమిటీ సభ్యులు కొప్పుల జనార్ధన్, లక్ష్మణ్, వివిధ జిల్లాల ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# చిట్యాల గౌడ సంఘం అధ్యక్షులుగా మారగోని రమేష్ గౌడ్



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలో ఆదివారం రోజున గౌడ సంక్షేమ సంఘ సర్వసభ్య సమావేశం మేకల శివ గౌడ్ అధ్యక్షతన నూతన కమిటీ ఎఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా గౌడ సంఘం సీనియర్ నాయకులు మారగోని ఆంజనేయులు గౌడ్ పాల్గొన్నారు గౌడ సంఘం అధ్యక్షులుగా మారగోని రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా పబ్బతి సత్యనారాయణ గౌడ్, కోశాధికారిగా రేకుల గడ్డ నరసింహ గౌడ్, ఉపాధ్యక్షులుగా మేకల సురేష్ గౌడ్, పంతంగి వెంకన్న గౌడ్, ఉయ్యాల మల్లేష్ గౌడ్, పుల్లెంల చంద్రయ్య గౌడ్, కాసుల సత్యనారాయణ గౌడ్, సహాయ కార్యదర్శిలను, సలహాదారులను, కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు పెద్దగోని మల్లయ్య గౌడ్, మేకల అంజన్ కుమార్ గౌడ్,గౌడ యువజన అధ్యక్షులు మారగోని శ్రవణ్ గౌడ్, చిన్న గౌడ్ బిక్షం గౌడ్, పల్లె వెంకన్న గౌడ్, ముద్దగొని శ్రీనివాస్ గౌడ్, మాధగోని వెంకటేష్ గౌడ్, వీరమల్ల అంజయ్య గౌడ్, కునూరి అంజయ్య గౌడ్, బొడ్డు శంకర్ గౌడ్, నేలపట్ల సంతోష్ గౌడ్ పాల్గొన్నారు.

# సిపియం రాజకీయ శిక్షణా తరగతులు జయప్రదం చేయాలి

### బొడ్డుపల్లి వెంకటేశం సిపియం మండల కార్యదర్శి




రామన్నపేట, మేజర్‌న్యూస్ : ఈనెల 9, 10 తేదిల్లో చౌటుప్పల్‌లో జరిగే సిపియం నాయకత్వ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతులు జయప్రదం చేయాలని, సిపియం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని సిపియం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజా సమస్యలపై అధ్యయనం చేసి మరిన్ని పోరాటాలకు రూపకల్పన చేసేందుకు నాయకత్వంలో సైద్ధాంతిక రాజకీయ చైతన్యం పెంపొందించేందుకు రాజకీయ శిక్షణా తరగతులు తోడ్పడనున్నవని, ఆయన అన్నారు. అధిక సంఖ్యలో హాజరై శిక్షణా తరగతులు జయప్రదం చేయాలని, బోడ్డపల్లి వేంకటేశం కోరారు. ఈ కార్యక్రమంలో సిపియం నాయకులు మామిడి వెంకట్ రెడ్డి,గాదె నరేందర్, నాగటి ఉపేందర్, బావండ్లపల్లి బాలరాజు,పిట్టల శ్రీనివాస్, మేడి గణేష్, అప్పం సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వేముల వీరేశంను కలిసిన తాటిపాముల శేఖర్ గౌడ్

రామన్నపేట, మేజర్ న్యూస్ : మండలంలోని వెల్లంకి గ్రామ సమస్యల గురించి, ఆదివారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి తాటిపా ముల శేఖర్ గౌడ్ కలిసి మాట్లాడారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ నాయకులు తాటిపాముల లింగస్వామి తదితరులు ఉన్నారు.



# వినూత్న ఏఐ ప్లాట్‌ఫారమ్ జెనీకనెక్ట్‌ఆర్‌ఎక్స్ ప్రారంభం




హైదరాబాద్, మేజర్ న్యూస్ : ఉప్పులూరి కే హెచ్ పర్సనలైజ్డ్ మెడిసిన్ క్లినిక్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటైన 'జెనీకనెక్ట్‌ఆర్‌ఎక్స్' ను ఏఐజీ హాస్పిటల్స్‌లో గ్యాస్ట్రోఎంటరాలజీ ఛైర్మన్, చీఫ్ డాక్టర్ డీ నాగేశ్వర్ రెడ్డి జూబ్లీ హిల్స్ లో శుక్రవారం ప్రారంభించారు. ఇది ఉప్పులూరి గ్రూప్‌లో భాగమైన డయాగ్నస్టిక్ వింగ్ అయిన జెనీపవర్‌ఆర్‌ఎక్స్ లో ఒక వినూత్న ఏఐ ప్లాట్‌ఫారమ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఆసుపత్రిలో పర్సనలైజ్డ్ మెడిసిన్ ప్రామాణిక అభ్యాసంగా మారాలన్నారు. ఈ విషయంలో పరిశోధనలు జరగాలన్నారు. ప్రతి ఒక్కరికీ కచ్చితమైన, సమర్థవంతమైన, సరసమైన పర్సనలైజ్డ్ ఔషధాలను అందించడం అనేది కీలకం అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ వినయేందర్ తుల్లా మాట్లాడుతూ జెనీకనెక్ట్‌ఆర్‌ఎక్స్ జన్యు సమాచారాన్ని డీకోడ్ చేయడం ద్వారా డ్రగ్ డిస్కవరీలో విప్లవాత్మక మార్పులు చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉంటుందన్నారు. మరింత ప్రభావవంతమైన చికిత్స కోసం పర్సనలైజ్డ్ చికిత్సను ప్రారంభించాలన్నారు. ఇది ఔషధ ఆవిష్కరణలో విప్లవాత్మకమైన సామర్థ్యాన్ని కలిగి ఉందన్నారు. ఈ సందర్భంగా జెనీపవర్‌ఆర్‌ఎక్స్ డాక్టర్ కళ్యాణ్ ఉప్పలూరి మాట్లాడుతూ జెనీకనెక్ట్‌ఆర్‌ఎక్స్ ఏఐ ఆధారిత డ్రగ్ డిస్కవరీని విప్లవాత్మకంగా మార్చడానికి సిద్ధంగా ఉందన్నారు. ఇది కచ్చితమైన వైద్యాన్ని ప్రోత్సహిస్తుందన్నారు. మెదడు క్యాన్సర్, మోనోజెనిక్ డయాబెటిస్, పార్కిన్సన్స్ వ్యాధి, అధిక కొలెస్ట్రాల్, ఆటిజంపై దృష్టి సారించామని తెలిపారు. మా ప్రాసెస్ పేటెంట్ అప్లికేషన్ ఆవిష్కరణ పట్ల మా అంకితభావాన్ని సూచిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ హిమ చల్లా మాట్లాడుతూ ఏఐజీ హాస్పిటల్స్‌తో మా సహకారం ఫార్మాకోజెనోమిక్స్ అధ్యయనానికి దారితీసిందన్నారు. జెనీకనెక్ట్‌ఆర్‌ఎక్స్ ఆవిష్కరణ సంభావ్య అణువులను అంచనా వేయడానికి, అంతర్గత డేటా, ప్రపంచ వనరులు, అత్యాధునిక నమూనాలను అనుసంధానిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐజీ హాస్పిటల్స్ వైస్ ఛైర్మన్ పెన్మెత్స వెంకట సుబ్బ రాజు, సీఎస్ఐఆర్ విశిష్ట శాస్త్రవేత్త, మాజీ డైరెక్టర్, సెంటర్ ఫర్ సెల్యులార్ మాలిక్యులర్ బయాలజీ (సీసీఎంబీ) ప్రొఫెసర్ సీహెచ్ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య మెహతా ఫౌండేషన్‌లో పారా అథ్లెట్లకు సత్కారం




హైదరాబాద్, మేజర్ న్యూస్ : ఆదిత్య మెహతా ఫౌండేషన్, జవహర్ నవోదయ విద్యాలయ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం రసూల్ పూరాలోని ఆదిత్య మెహతా ఫౌండేషన్‌లో పారా అథ్లెట్లను సత్కరించారు. తెలంగాణ గవర్నర్, లెఫ్టినెంట్ గవర్నర్ ఆఫ్ పాండిచ్చేరి తమిళిసై సౌందరరాజన్ వీడియో సందేశం అందించారు. ఆదిత్య మెహతా ఫౌండేషన్, జవహర్ నవోదయ విద్యాలయ సమితి చేస్తున్న సేవలను కొనియాడారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత మందికి స్ఫూర్తిదాయకంగా ఉంటాయన్నారు. పారాలింపిక్స్ 2024కు అర్హత సాధించిన అర్షద్, జ్యోతిల అంకితభావం, పట్టుదల ఇతరులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన వరల్డ్ ఎబిలిటీ గేమ్స్ వంటి అంతర్జాతీయ క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు, ఆసియా క్రీడల్లో పాల్గొని పారాలింపిక్స్ 2024కు అర్హత సాధించిన క్రీడాకారులకు ఈ సత్కారం జరిగింది. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా నటి, నిర్మాత లక్ష్మి మంచు, ఏఎంఎఫ్ ట్రస్టీ, పాస్ట్ మిసెస్ ఇండియా, ఎంటర్‌ప్రెన్యూర్ శిల్పా రెడ్డి, ఎన్ఎండీసీ ఛైర్మన్ అమితవ్ ముఖర్జీ, జే ఎన్ వీ సౌత్ రీజియన్ హెడ్, డిప్యూటీ కమిషనర్ టీ గోపాల్ కృష్ణ, ఏఎంఎఫ్ ఫౌండర్ ఆదిత్య మెహతా హాజరయ్యారు. జ్యోతి (15 ఏళ్లు) జావెలిన్‌లో కాంస్యంతో పాటు డిస్కస్ త్రోలో షాట్‌పుట్లో రజత పతకం గెలుచుకున్నారు. హ్యాండ్‌సైక్లింగ్‌లో ప్రశాంత్ కాంస్యం సాధించారు. డిస్కస్ త్రోలో వేణు స్వర్ణ పతకం కైవసం చేసుకున్నారు. శివ (16 ఏళ్లు) జావెలిన్‌లో బంగారు పతకం, షాట్‌పుట్‌లో రజతం సాధించారు. జాను (15 ఏళ్లు) జావెలిన్‌లో కాంస్యంతో సత్తా చాటారు. శివాని (15 ఏళ్లు) షాట్‌పుట్‌లో ఒకటి, జావెలిన్‌లో రెండు బంగారు పతకాలు సాధించారు.

# కనుల పండువగా నాట్యం..

ముషీరాబాద్/రవీంద్ర భారతి మేజర్ న్యూస్ ఎస్ఆర్ మూర్తి చారిటబుల్ ట్రస్ట్ /హ్యాపీ ఫ్రెండ్స్ సర్కిల్ ఆఫ్ ఇండియా/శ్రీ వేంకటేశ్వర స్వామి టెంపుల్ సైదాబాద్ ఆధ్వర్యం లో సంక్రాంతి కూచిపుడి నాట్య పోటీలు /సంక్రాంతి సుందరి బిరుదు ప్రదానం కార్యక్రమాలు జరిగాయి. టెంపుల్ ఆడిటోరియం లో ఈ వేడుకలు జరిగాయి. 4000/2500/1500/1000 - 1000 నగదు బహుమతులను ప్రదానం చేశారు. ఉషారాణి లలిత ధన లక్ష్మి అరుణ సంతోషి దేవి సౌందర్య ప్రజ్ఞ ప్రవల్లిక అన్నపర్తి జీ.అర్చన డీ.కావేరి నాట్య పోటీల్లో పాల్గొన్నారు. సుమారు 20మంది కవులు కవితాగానం చేశారు. సంస్థల అధ్యక్షుడు డాక్టర్. వై ఎస్ ఆర్ మూర్తి నాట్య డాక్టర్ పీ. ప్రవీణ ఏ.రామా గౌడ్ డాక్టర్ బీ. భాను ప్రసాద్ పాల్గొన్నారు.

## లయోలా పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటు సందడి చేసిన మిత్రులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థలిపురంలోని లయోలా మోడల్ హై స్కూల్ పదవ తరగతి 1987 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు 30 సంవత్సరాల తర్వాత అందరు ఒక చోట కలిశారు. ఈ సందర్భంగా ఆనాటి మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటు ఒకరి నొకరు యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మధుర జ్ఞాపకాలతో పరిసరాలను మైమరిచిపోయారు. తుర్కయంజాల్ బ్రాహ్మణపల్లి రోడ్డులోని రివర్ రిచ్ ఫామ్ హౌస్‌లో జరిగిన ఈ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఆద్యంతం సందడిగా సాగింది. ఈ సందర్భంగా అందరు ఆనాడు చేసిన చిలిపి చేష్టలు, అల్లరి పనులను గుర్తు చేసుకుంటు ఈనాటి సమ్మేళనం మాదిరిగా ప్రతి సంవత్సరం అందరం కలిసి రోజంతా సందడిగా జరుపుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ సంరద్భంగా ఒకరి నొకరు కుటుంబ బాధ్యతలు, ఉద్యోగ బాధ్యతల గురించి చర్చించుకొని ఎవరైనా ఇబ్బందుల్లో ఉంటే ఆదుకోవాలనే అభిప్రాయానికి వచ్చారు. ఈ సమ్మేళనం కార్యక్రమంలో టి.ఎస్.ఎస్ ప్రసాద్, సునీల్, శ్రీనివాస్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, సుదీర్‌రెడ్డి, కొషోర్‌కుమార్, లక్ష్మణ్‌గౌడ్, రమేష్‌గౌడ్, వెంకటరమణ, ఇందిర, సింధూర్‌లతో పాటు మొత్తం 40 మంది పాల్గొని రోజంతా సందడిగా గడిపారు.

## భీమా రంగంలో రమేష్‌కి అంతర్జాతీయ హెూదా

### ఎండిఆర్టీ యూఎస్‌ఏ - 2024 అర్హత



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః భీమా రంగంలో ఐతరాజు రమేష్ కి అంతర్జాతీయ గుర్తింపు దక్కింది. భీమా వ్యాపార ప్రపంచంలో అత్యుత్తమ గుర్తింపు కలిగిన ఎండిఆర్టీ ( మిలియన్ డాలర్ రౌండ్ టేబుల్ ) యూఎస్‌ఏ - 2024 ఏడాదికి అర్హత సాధించినట్లు తెలిపారు. వనస్థలి పురంనకు చెందిన రమేష్ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ డివిజన్ చైతన్యపురి బ్రాంచ్ ఏజెంట్‌గా సేవలు అందిస్తున్నారు. ప్రతిభ చూపినందుకు ఉత్తమ గుర్తింపు కల్పించినట్లు పేర్కొన్నారు. డివలప్‌మెంట్ ఆఫీసర్ వివేక వర్దన్‌రెడ్డి, వనస్థలిపురం బ్రాంచ్ మేనేజర్ శివకృష్ణ అతన్ని అభినందిస్తు శుభాకాంక్షలు తెలిపారు. రమేష్ చేస్తున్న సేవలకు ఇది అంతర్జాతీయ గుర్తింపు అని కొనియాడారు. అతి చిన్న వయస్సులో హోదా దక్కడం యువకులకు ఆదర్శమని పేర్కొన్నారు. తనకు సహకరించిన విలువైన పాలసీదారులకు, మిత్రులకు రమేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భీమా సేవల్లో ఎల్లపుడు అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా రమేష్ తెలిపారు.

## ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్సులో శ్రావణి హాస్పిటల్ నమోదు..



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా శ్రావణి హాస్పిటల్ నిర్వహించిన అవగాహన కార్యక్రమాలకు గాను, ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స లో స్థానం సంపాదించింది. గత సంవత్సరం శ్రావణి హాస్పిటల్ అందరికీ అందుబాటులో ఉండడే విధంగా ప్రత్యేకంగా రూపొందించిన యాప్ ను మాజీ ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా ప్రారంభించారు. హాస్పిటల్ ప్రారంభించి సంవత్సరం పూర్తయిన సందర్భంగా యాప్ ను విడుదల చేయడం అభినందనీయమని శ్రావణి హాస్పిటల్ యజమాన్యాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో జీఎస్టి కమిషనర్ శ్రీ లీల, ఎస్పీ ఇంటెలిజెన్స్ శిరీష రాఘవేంద్రరావు హాజరయ్యారు. అనంతరం ఆసుపత్రి మేనేజ్మెంట్ సభ్యులు శ్రావణి చెట్టుపల్లి, డాక్టర్ నవీన్ చెట్టుపల్లి, ప్రసాద్ నీలం లు మాట్లాడుతూ... గత సంవత్సర కాలం నుంచి ఆసుపత్రి తరుపున ఎన్నో ఉచిత వైద్యుత్ శిబిరాలు నిర్వహించామని, ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కార్యక్రమాలు సైతం నిర్వహించమని వెల్లడించారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన అవగాహన క్యాంపెయిన్ కు ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స లో నమోదు కావడం తమ అందరికీ సంతోషంగా ఉందని పేర్కొన్నారు.

★డెర్మ్ ఆరాను ప్రారంభించిన హీరో నిఖిల్ సిద్దార్థ్

సోమాజిగూడ/మేజర్ న్యూస్:బంజారాహిల్స్ రోడ్ నంబర్ 11 లో నూతనంగా ఏర్పాటు చేసిన డెర్మ్ ఆరా స్కిన్ అండ్ హేర్ క్లినిక్ ను ప్రముఖ టాలీవుడ్ సినీ హీరో నిఖిల్ సిద్ధార్థ్ ప్రారంభించారు.. ఈ సందర్భంగా నిఖిల్ మాట్లాడుతూ ముఖ్యం గా గ్లామర్ రంగం లో ఉండే వాళ్ళు ప్రతీ సినిమాకు విభిన్నంగా, అందంగా కనిపించేందుకు ఎన్నో ప్రయత్నాలు చేస్తుంటారని ఆ సమయం లో మాకు అనుభవజ్ఞులైన డాక్టర్లు ఎంతో సహకరిస్తుంటారని అన్నారు. ప్రస్తుతం సినీ, టీవీ ప్రముఖుల కంటే సోషల్ మీడియాలో లక్షలాదిమంది ఫేమస్ అవుతున్నారని వారు కూడా ఇప్పుడు స్కిన్, హెయిర్ కాపాడుకోవడానికి, మెరుగులు దిద్దుకోవడానికి పరుగులు తీస్తున్నారని, అలాంటి వారికి ఇటువంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తున్న డెర్మ్ ఆరా స్కిన్ అండ్ హెర్ లాంటి డెర్మటాలజీ క్లినిక్ లు ఉపయోగపడతాయని అన్నారు. వైద్యురాలు సుమ దివ్య మాట్లాడుతూ నగరంలోని తాము అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పాటు యూఎస్ఎఫ్డీ అప్రూవ్డ్ సాంకేతిక యంత్రపరికరాలు వాడుతున్నామని, అంతర్జాతీయ స్థాయిలో శిక్షణ పొందిన వైద్యులతో, సిబ్బందితో తాము సేవలు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక వేత్త పింకీరెడ్డితో పాటు పలువురు వైద్యులు, ప్రముఖులు పాల్గొన్నారు.

## బహుజన వాది గిరియాదవ్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ వద్ద ఏర్పాటు చేయాలి

-బడుగుల నేత గిరి యాదవ్ సేవలు మరువలేనివి

-ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర సాధన కోసం, బహుజనులకు రాజ్యాధికారం రావాలని నిరంతరం శ్రమించిన ప్రజా పార్టీ జాతీయ అధ్యక్షుడు కామ్రేడ్ డాక్టర్ గిరి యాదవ్ విగ్రహాన్ని హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ వద్ద ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం నగరంలోని సితార హోటల్‌లో ఏర్పాటు చేసిన గిరి యాదవ్ సంతాపసభలో ప్రజా పార్టీ నాయకులు, అభిమానులు, మిత్రులు, మేదావులు పాల్గొని గిరి యాదవ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ గిరియాదవ్ నీతి, నిజాయితీకి మారు పేరుగా నిలిచారన్నారు. నిరంతరం పేద ప్రజలు, బహుజనుల విద్య, ఉద్యోగ, రాజకీయ అంశాలపై చర్చిస్తు ఈ రంగంలో బడుగులు ముందుండాలని పరితపించే వారని గుర్తు చేశారు. కుటుంబ సభ్యుల కంటే ఎక్కువగా పేదవాళ్లతో సన్నిహితంగా ఉండేవారన్నారు. నేటి తరం నాయకులు గిరి యాదవ్ ను ఆదర్శంగా తీసుకోవాలని తద్వారా బడుగుల సంక్షేమానికి ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజా పార్టీ రాష్ట్ర కార్యదర్శి పెంట రమేష్, విద్యార్ది విభాగం రాష్ట్ర అధ్యక్షుడు అంజియాదవ్, ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్, ఈశ్వర్, ప్రశాంత్ యాదవ్, రాజేష్, అరవింద్, గిరియాదవ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# బతకాలంటే యుద్ధం చేయాలా ?

త్రిపురారం, మేజర్‌న్యూస్ ః ఏలికలకు రైతులు అక్కరలేదేమో...! కానీ ఈ దేశానికి రైతులు కావాలి... భూమిని బువ్వగా మార్చి ప్రజల ఆకలి తీర్చడానికి ఈ దేశానికి రైతులు కావాలి. అందుకు వారికి భూమి కావాలి... సాగుకు సాయం కావాలి. నెత్తురు చెమటగా చేసి, సత్తువ ధారపోసి మన్నును అన్నంగావించే వ్యవసాయం వారికి ఫలసాయం కావాలి.... మన ఏలికలకు రైతులు అక్కరలేదు కానీ, రైతుకు ఆధారమైన భూమి కావాలి. భూమి మీద గాలి, నీరు, మట్టితో పాటు భూమి తన గర్భంలో దాచుకున్న అనంతమైన సంపద కావాలి. ఎవరి కోసం..? ప్రజల కోసమే అనుకుంటే పొరబాటు..! కంపెనీల కోసం... కంపెనీల యజమానుల కోసం..!! ఎందుకంటే వారి సేవకే ఈ ప్రభుత్వాలు. ఇవి పైకి ప్రజలెన్నుకున్న ప్రభుత్వాలుగానే కనిపిస్తాయి. కానీ ఇవి కార్పొరేట్లు కోరుకున్న ప్రభుత్వాలు. వీరు తలచుకుంటే అమెరికాలో నిలువెల్లా టెంపరితనం నిండిన ట్రంప్‌నైనా అధ్యక్షుడిని చేయగలరు, ఇండియాలో గుజరాత్‌ను రక్తసిక్తం చేసిన మోడీనైనా ప్రధానిని చేయగలరు. కానీ అక్కడ ట్రంపైనా, ఇక్కడ మోడీ అయినా సేవలు చేయవలసింది ఈ కార్పొరేట్ కంపెనీలకే... వారి కృషి మొత్తం ప్రకృతి సంపదను, మానవ శ్రమను కొల్లగొట్టి వీరికి కట్టబెట్టడానికే. ఇప్పుడు ప్రపంచమంతటా జరుగుతున్న ఈ తతంగమే దేశంలోనూ జరుగుతున్నది. మన రాష్ట్రంలోనే కాదు దేశమంతటా రైతుల్లో చెలరేగుతున్న అసంతృప్తి జ్వాలలన్నీ దీనికి సూచికలే..!

దిక్కుతోచక రైతులు పంటలను తగుల బెట్టుకోవడం, మార్కెట్ యార్డుల వద్ద ధర్నాలు చేయడం మాత్రమే చూసిన దేశానికి తొలిసారిగా 'సమ్మె' సెగను చూపించారు మహారాష్ట్ర రైతులు. లక్షలాది లీటర్ల పాలను బజారులో పారించి, టన్నుల కొద్దీ కూరగాయలను వీధుల్లో కుమ్మరించి, వేలాది గేదెలతో రహదారులను దిగ్బంధనం చేసి ప్రభుత్వానికి దిమ్మతిరిగేలా చేశారు మధ్యప్రదేశ్ రైతులు. వీళ్లేం చేస్తారులే అన్న అధికారుల అలసత్వానికి, ప్రభుత్వ అహంకారానికి తిరుగుబాటు రుచి చూపించారు తెలంగాణ రైతులు. వీరందరికంటే ముందు మోడీ స్వరాష్ట్రంలోనే ఈ పోరాటాలకు శ్రీకారం చుట్టారు గుజరాత్ రైతులు. దేశం నడిబొడ్డున మన ప్రభుత్వాల చేతకాని తనాన్ని ఎలుగెత్తి చాటారు తమిళ రైతులు. కానీ మన ప్రభుత్వాలేం చేస్తున్నాయి. ఆవేదన ఆపుకోలేక సమ్మెకు దిగిన రైతును నిర్దాక్షిణ్యంగా నిర్బంధించింది మహారాష్ట్ర ప్రభుత్వం. గుండె మంటను తట్టుకోలేక రోడ్డెక్కిన రైతుకు "తూపాకీ గుండ్ల"తో సమాధానం చెప్పింది మధ్యప్రదేశ్ ప్రభుత్వం. కడుపు మండి కండ్లు తెరిపించే ప్రయత్నం చేసిన రైతుకు సంకెళ్ళు వేసింది తెలంగాణ ప్రభుత్వం. ఇంతకీ వీరు చేసిన నేరమేమిటి..? ప్రభుత్వాలే ప్రకటించిన ఉచిత విద్యుత్, సాగునీరు కావాలన్నారు. రుణమాఫీని గుర్తుచేసారు. పాల ధరను పెంచమన్నారు. చేసిన కష్టానికి, పెట్టిన పెట్టుబడికి తగిన ధర అడిగారు. ప్రజాస్వామ్యంలో వారికి ఆ మాత్రం హక్కులేదా..? కాళ్ళకింద నేల కరిగిపోతుంటే, రెక్కల కష్టం నక్కల పాలవుతుంటే రైతులేం చేయాలి పోరాడటం తప్ప...!

నేటికీ మనది వ్యవసాయ దేశం. 70శాతం మంది ప్రజలు వ్యవసాయం మీదే ఆధారపడి జీవిస్తున్నారు. ఆ ప్రజలనే పట్టించుకోని ఈ ప్రభుత్వాలనేమనాలి. గతంలో రైతులకు చేతల్లో ఏమీ చేయకపోయినా కనీసం మాటల్లోనైనా రైతే దేశానికి వెన్నెముక అనీ, జై జవాన్.. జైకిసాన్.. అని నినదించేవారు ఏలికలు. ఇప్పుడు బీజేపీ ప్రభుత్వంలో ఆ మాత్రం ప్రస్తావన కూడా కనిపించకపోవడం ఈ ప్రభుత్వ వైఖరిని చెప్పకనే చెవుతోంది. అధికారంలోకి రాకముందు మేనిఫెస్టోల్లో తప్ప అధికారంలోకొచ్చాక రైతుల ఊసే మరిచిపోయారు. రైతులకు రుణమాఫీ అన్నారు. దేశంలో గానీ, రాష్ట్రంలో గానీ అప్పునపడ్డ రైతులెందరూ, రుణ విముక్తి కలిగించింది ఎందరికీ..? ప్రపంచంలోనే అత్యధిక ఉత్పత్తి చేసే మన మిర్చి రైతుల హాహాకారాలను ఎవరు పట్టించుకున్నారు...? వ్యవసాయ రంగంలోకి ప్రవేశిస్తున్న కార్పొరేట్ కంపెనీలకు, భూస్వాములకు, వాణిజ్య బ్యాంకుల ద్వారా వేల కోట్ల పంట రుణాలనిచ్చిన ఈ ప్రభుత్వాలు పేద రైతులను మాత్రం ప్రయివేటు రుణాల బారిన పడేసి ఆత్మహత్యల పాలు చేశాయి. దేశంలో 70శాతం ప్రజల జీవన్మరణ సమస్యను దాచిపెట్టి అభివృద్ధి గురించి మాట్లాడటం కాన్సర్ పుండుకు ప్లాస్టర్ వేయడమే.... అది గాయాన్ని కనిపించనీయదు కానీ మాన్పించలేదు కదా..!

అది తెలంగాణ కావొచ్చు, ఆంధ్రా కావొచ్చు, కేంద్రం కావొచ్చు... ఇలాంటి ప్రభుత్వాలన్నీ రైతును ఆత్మహత్య తప్ప గత్యంతరం లేని స్థితికి నెట్టి, వ్యవసాయాన్ని నిరుత్సాహపరచి భూమికి దూరం చేయడమే లక్ష్యంగా సాగుతున్నాయి. వివిధ శక్తుల స్వార్థ ప్రయోజనాల కోసం రకరకాల పద్ధతుల్లో భూఆక్రమణే ఏకైక అజెండాగా కదులుతున్నాయి. ఈ తెర వెనుక కుట్రల ఫలితమే నేటి రైతాంగ సంక్షోభం. కానీ అంతిమంగా ప్రజలే నిర్ణేతలన్న విషయాన్ని నేతలు గుర్తుంచుకోవాలి. "భూమి గుండ్రంగా ఉంది. తన చుట్టూ తాను తిరుగుతూ, సూర్యుని చుట్టూ తిరగడం వలన పగలు, రాత్రు ఏర్పడుతున్నాయి" అని చెప్పినందుకు శాస్త్రవేత్తలకు మరణదండన విధించిన చరిత్ర మన పాలకవర్గాలది. ఎందుకంటే భూమి తమ చుట్టూ తిరగాలనీ, తమ గుప్పిట్లో ఒదగాలని వారి కోరిక.. కానీ అది సాధ్యమా..?

# ఇదేనా సుపరిపాలన ?

నడిగూడెం, మేజర్‌న్యూస్ ః ఏలినవారి లీలలు రోజురోజుకీ వింత గొల్పుతున్నాయి. సుపరిపాలనకు తమను తామే ఓ నమూనాగా ప్రచారం చేసుకునేవాళ్లు, అవినీతి అక్రమాలకు ఆమడదూరమని ప్రకటించుకునేవాళ్లు, క్రమశిక్షణకు నిబద్ధతకు మారుపేర్లమని నీతులు బోధించేవాళ్లు ఏపాటి పనిమంతులో ఆచరణలో పదేపదే రుజువవుతున్నది. వీరి విధానాల ఫలితంగా దగాపడిన ప్రజలు తమ సమస్యలు పరిష్కరించండి మొర్రో అంటూ వీధుల్లోకొచ్చి పోరాడుతుంటే విధులు మరిచిన నేతలు వింత వింత విన్యాసాలు చేస్తూ ప్రజలను, ప్రజా ఉద్యమాలను అపహాస్యం చేస్తున్నారు. దేశవ్యాపితంగా రైతాంగం ఆకలి చావులతో, ఆత్మహత్యలతో అల్లాడుతుంటే నేతలు యోగాసనాలు వేసుకోండి అంటూ సూక్తులు వల్లిస్తున్నారు. ప్రత్యేకించి బీజేపీ పాలిత రాష్ట్రాలు రైతుల ఆగ్రహజ్వాలలతో మండుతుంటే అర్థంలేని దీక్షలు చేస్తూ నీరో చక్రవర్తులను తలపిస్తున్నారు. ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలి వినోదాల్లో తేలియాడుతున్నారు.

బీజేపీ పాలనలో దళితులు, ముస్లింలే కాదు, ఇప్పుడు రైతులు కూడా దేశ రాజకీయ చదరంగంలో పావులుగా మారుతున్నారు. అటు బీజేపీ గానీ, ఇటు టీఆర్ఎస్ గానీ స్వాభిమానంతో బతికే రైతును ప్రభుత్వాల సహాయం మీద ఆధారపడే స్థితికి దిగజార్చి వ్యవసాయాన్ని సంక్షోభంలో కొనసాగిస్తున్నాయి. ఓట్లు అవసరమైనప్పుడు రుణమాఫీ లంటున్నాయి. అవసరం తీరాక ఆ ఊసే మరిచిపోతున్నాయి. అంతెందుకు మన రెండు తెలుగు రాష్ట్రాలలో కూడా అధికారం కోసం ఇద్దరు చంద్రులు రుణమాఫీలు ప్రకటించారు. కానీ అధికారం చేపట్టి మూడేండ్లు ముగుస్తున్నా ఆ రుణమాఫీ ఇంకా సాగుతూ...నే ఉంది..! అప్పట్లో దీనిని వ్యతిరేకించిన ప్రధాని నరేంద్రమోడీ ఉత్తరప్రదేశ్‌లో అధికారం కోసం ఇదే రుణమాఫీని ప్రజలకు వాగ్దానం చేశారు..!! ఇప్పుడేమో "రుణమాఫీ ఒక ఫ్యాషన్ అయిపోయింది' అంటూ వెంకయ్యనాయుడు హేళన చేస్తున్నారు. ఇదంతా ఏరుదాటి తెప్ప తగలేసిన చందంగా ఉంది. ఫలితంగా ఈ దేశంలో ప్రభుత్వాల విధానాల వలన దగాపడుతున్న ప్రజానీకంలో రైతులు ముందు వరుసలోకి వస్తున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అయితే ఈ పరిస్థితి మరీ దారుణంగా ఉన్నది.

నేడు మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్‌లలో ఏం జరుగుతున్నది..? బీజేపీకి ఘనవిజయాలను అందించిన ప్రజలే వారి ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఆందోళనలకు దిగుతున్నారెందుకు..? రాష్ట్రం ఏదైనా, ప్రాంతం ఏదైనా నేడు దేశంలో రైతులు అడుగుతున్నదేమిటి? చేసిన వాగ్దానాలను నిలబెట్టుకోవాలంటున్నారు. రుణమాఫీని తక్షణమే అమలు చేయమంటున్నారు. గిట్టుబాటు ధర కల్పించాలంటున్నారు. బలవంతంగా భూములు గుంజుకుని నిర్వాసితుల్ని చేయొద్దని వేడుకుంటున్నారు. కానీ బీజేపీ చేస్తున్నదేమిటీ? వారి న్యాయమైన కోర్కెలను పెడచెవిన పెడుతున్నది. ఆందోళనకు దిగితే క్రూర అణచివేతకు పూనుకుంటున్నది. కాల్పులకు సైతం ఒడిగడుతున్నది. ఈ కాల్పుల్లో మధ్యప్రదేశ్‌లో ఆరుగురు రైతులను బలితీసుకున్నది. వందలాదిమంది రైతుల రక్తం కండ్లజూసింది. మహారాష్ట్రలో రైతులపై పెల్లెట్‌గన్స్ ప్రయోగించింది. పన్నెండుమంది రైతులను క్షతగాత్రులను చేసింది. ఇంత జరుగుతుంటే సమస్యను పరిష్కరించాల్సిన మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శాంతికోసం దీక్షకు కూర్చుంటారు..! మరో మంత్రి సినిమాహాల్లో టికెట్లు అమ్ముకుంటారు..! ఇంకో మంత్రి ఎన్నికల కమిషన్‌కు తప్పుడు లెక్కలు చూపినందుకు అనర్హతకు గురవుతారు. ప్రధాని మాత్రం ఉలుకూ పలుకూ లేకుండా యోగముద్రలో లీనమవుతుంటారు. తమకు పెట్టని కోట అని చెప్పుకుంటున్న ఉత్తరప్రదేశ్‌లో కూడా వేలాదిగా రైతులు రోడ్లమీదకొచ్చి శవాసనాలేసి నిరసన తెలుపుతున్నా ఆయన కండ్లు తెరువకపోవడం రోమ్ నగరం తగలబడుతుంటే ఫిడేలు వాయిస్తూ కూర్చున్న నీరో చక్రవర్తిని తలపిస్తున్నది. నోరు తెరిస్తే రైతులపై అపారమైన ప్రేమ కురిపించే ఏలికల నాలుకలు ఇప్పుడు మాట మారుస్తున్నాయి. ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని అడగటమే పాపమైంది. ఒక వ్యవసాయ విధానమంటూ లేని ప్రభుత్వాలు ఎంతసేపటికీ వ్యాపార వర్గాల ప్రయోజనాలనే తప్ప ఉత్పత్తిదారులైన రైతుల ప్రయోజనాలను చూడటం లేదు. నిజానికి వ్యవసాయరంగంలో వచ్చిన మార్పుల వలన పంటల దిగుబడి పెరిగింది. ఆ మేరకు పెట్టుబడులూ పెరిగాయి. దీంతో పెరిగిన దిగుబడులకు తగిన గిట్టుబాటు ధర రాక అయినకాడికి అమ్ముకోక తప్పని పరిస్థితి రైతులకొచ్చింది. ఫలితంగా పెట్టుబడికోసం చేసిన అప్పులు పేరుకుపోయి ఆత్మహత్యలకు దారితీస్తున్నాయి. దీనిని పరిష్కరించాల్సిన ప్రభుత్వం ఆ పని చేయకపోగా రైతును వ్యవసాయానికి దూరం చేసి కార్పొరేట్లను వ్యవసాయంలోకి ఆహ్వానించేందుకు ప్రయత్నిస్తున్నది. ఫలితమే నేటి వ్యవసాయ సంక్షోభం...! ఎన్నికల ముందు రుణమాఫీ అన్నారు. కొత్తగా రుణసాయం అందిస్తామన్నారు. పంట సాగులో పెట్టుబడికి అదనంగా 50శాతం లాభంతో మద్దతు ధర కల్పిస్తామన్నారు. మూడేండ్ల కింద చెప్పిందే చేయండని అడుగుతున్నారు రైతులు. ఇచ్చిన మాట నిలబెట్టుకోనందుకు సిగ్గుతో తలదించుకోవాల్సింది పోయి, అణచివేతలు, అపహాస్యాలను కానుకగా ఇస్తారా..!? ఇదేనా బీజేపీ సుపరిపాలన..?

# నిప్పుల కొలిమి

నాంపల్లి, మేజర్‌న్యూస్ ః రాష్ట్రం నిప్పుల కొలిమిలా మారింది. భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. నీళ్లు లేక జనం గొంతెండుతోంది. రోళ్లు పగులుతున్నాయి. భూపాలపల్లి జిల్లా చెల్పూరులో 50 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదైంది. ప్రజలు అతలాకుతలమవుతున్నారు. భద్రాద్రిలో భార్యభర్తలు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం ఎండవేడిమిని తట్టుకోలేక సూర్యోద్రేకానికి భస్మీపటలమైంది. 1901 నుండి నేటి వరకు ఇంత ఘనం ఎండలు ఎప్పుడూ నమోదు కాలేదని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. సూర్యుడి ఉగ్రతాపానికి ఉష్ణోగ్రతలు పైకి ఎగబాకుతాయని వాతావరణ శాస్త్రవేత్తలు ముందే హెచ్చరించారు. అయినా పాలకులు పట్టించుకున్న పాపాన పోలేదు. నల్లగొండ జిల్లాలో రైతు సమగ్ర సర్వేకు వెళ్లిన ఏఈఓ వడదెబ్బ తాకి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. పెద్దపల్లి జిల్లాలో అంగన్‌వాడీ కార్యకర్త విధులు ముగించుకుని వస్తుండగా వడగాలి తగిలి జ్వరంతో మరణించింది. పొలంలో మంటలు ఆర్పేందుకు వెళ్ళిన ఇద్దరు రైతులు సజీవదహనమయ్యారు. తెలుగురాష్ట్రాలలో రోజుకు సగటున 20మందికి పైగా సూర్యతాపానికి బలవుతున్నారు. సాధారణం కన్నా 5 డిగ్రీల ఉష్ణోగ్రత పెరిగితే వడగాలులుగా గుర్తిస్తారు. 40 డిగ్రీల ఉష్ణోగ్రత దాటితే ప్రజలు వడదెబ్బకు గురవుతారు. ఆరోగ్యశాఖ తెలిపిన వివరాల ప్రకారం రాష్ట్రంలో 6384 మందికి వడదెబ్బ తగిలినట్టు ప్రకటించారు. 171 మంది చనిపోయినట్టు ప్రకటించారు. ఈ లెక్కలు ప్రభుత్వ ఆస్పత్రిలో నమోదైనవి మాత్రమే. ఇంకా ప్రయివేటు ఆస్పత్రులలో లెక్కలు తీసుకుంటే ఈ సంఖ్య పెరిగే అవకాశం ఉంది. గత నాలుగేండ్లలో వడదెబ్బకు దేశవ్యాపితంగా 4620 మంది చనిపోయారు. అందులో తెలుగు రాష్ట్రాల ప్రజలే 90శాతం పైగా ఉన్నారు. ఉమ్మడిరాష్ట్రంలో 4246 మంది వడదెబ్బకు చనిపోవడం ఆందోళన కలిగించింది. ఇందులో ఎక్కువమంది ఉపాధి కూలీలూ గొర్రెల కాపరులూ కావడం విచారకరం. ప్రభుత్వం ఉపాధి కార్మికులకు నీడ, నీళ్ళు ప్రాథమిక వైద్య సౌకర్యాల ఏర్పాటులో విఫలమైంది. ఫలితంగా పేదల మరణాలకు కారణమైంది. ఇప్పుడు తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా అందుకు భిన్నంగా ఏమీలేదు.

రోజూ వివిధ శాఖల పనితీరుపై తీరికలేకుండా సమీక్షలు జరుపుతున్న పాలకులు వడదెబ్బ మరణాలపై ఎందుకు సమీక్ష జరపడం లేదో ఆలోచించుకోవాలి. ఉపాధి పనులు జరుగుతున్న ప్రతిచోటా కూలీలు వడదెబ్బకు గురికాకుండా రక్షణ చర్యలు చేపట్టాలి. ప్రభుత్వ ఆస్పత్రులలో వడదెబ్బకు గురైన వారికి ఇచ్చేందుకు కనీసం ఓఆర్ఎస్ ప్యాకెట్లు కూడా అందుబాటులో పెట్టలేదు. ప్రభుత్వం వడగాలుల నుండి రక్షణ పొందేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు చైతన్య కల్పించటం మరిచింది. మండే ఎండలకు ప్రాణనష్టమే కాదు ఆస్తినష్టం కూడా అధికంగానే జరుగుతున్నది. భూపాలపల్లిలో 20 గుడిసెలు, యాదగిరిగుట్టలో 75 గుడిసెలు అగ్నికి ఆహుతయ్యాయి. మంచిర్యాలలో షార్ట్ సర్క్యూట్‌తో వెయ్యి బస్తాల ధాన్యం కాలిపోయింది. ఆయా ప్రాంతాలలో అగ్నిమాపక కేంద్రాలు అందుబాటులో లేవు. కోట్లాది రూపాయలు అస్తినష్టం జరుగుతున్నది. ఇప్పటికీ అగ్ని ప్రమాదాలను అరికట్టడంలో ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకోవడం లేదు.

హైదరాబాద్ సమీపంలో ఉన్న షాద్‌నగర్‌లో ఈవేసవిలో ఒక్కొక్క కుటుంబం మంచినీటి కోసం నెలకు రూ.2,500 ఖర్చు చేస్తున్నారు. తాగునీటి కొరత పల్లెలను పట్టిపీడిస్తున్నది. ప్రత్యామ్నాయం చూడాల్సిన పాలకులు చేతులెత్తేశారు. ఎప్పుడో వచ్చే మిషన్ భగీరథకు పాలకులు ఊదరగొట్టి జనానికి ఎండమావుల్లో నీళ్ళు తాగిస్తున్నారు. గత ఏడాది ప్రయివేటు బావులకు ఇవ్వాల్సిన కోట్లాది రూపాయలు చెల్లించలేదు. ఇప్పుడు బావుల యజమానులు లీజుకివ్వమంటే పాతబాకీ చెల్లించాలని అడుగుతున్నారు. ధనికరాష్ట్రం, బంగారు తెలంగాణ అని బడాయి మాటలు చెప్పే ఏలికలు పేదలకు నీళ్ళు కూడా అందించలేని దుస్థితిలో పడ్డారు.

గత ప్రభుత్వాలలో వడగాలులను ప్రకృతి విపత్తుల కమిటీ పరిధిలో చేర్చేందుకు కొంత చర్చ జరిగింది. కానీ ఫలితం లేదు. మోడీ సర్కారు కూడా ఆవైపు ఆలోచన చేయలేదు. వడగాలులను ప్రకృతి విపత్తుల జాబితాలో చేర్చడం వలన బాధితులకు సత్వరం లబ్ది చేకూరుతుంది. రాష్ట్ర ప్రభుత్వం మీద భారం తగ్గుతుంది. అందుకే వడగాలులను ప్రకృతి విపత్తుల జాబితాలో చేర్చాలని తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కేంద్రం మీద ఒత్తిడి చేయాలి. గతంలో వడదెబ్బ మృతులకు ఆపద్బంధు పథకం ద్వారా కొంత ఆర్థిక సహాయం అందించేవారు. మృతుల వివరాలు సేకరించేందుకు ముగ్గురు అధికారులతో కిందిస్థాయి కమిటీ కూడా ఉంటుంది. కానీ ఇప్పటివరకూ వడదెబ్బ మృతులను రికార్డు చేయలేదు. బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించలేదు. ఇప్పటికైనా వడదెబ్బ మృతులకు ఆపద్బంధు పథకం అమలుచేసి ఆర్థిక తోడ్పాటు అందించాలి. వడగాలులను ఎలా ఎదుర్కోవాలో పాలకులు ప్రజలలో చైతన్యం కల్పించాలి. వడదెబ్బ మరణాలను అరికట్టాలి. అందుకు సత్వరమే యుద్ధప్రతిపాదికన చర్యలు చేపట్టాలి.

# అరణ్యం


తిప్పర్తి, మేజర్‌న్యూస్ ః అడవులు భద్రంగా ఉంటే మనుషులు క్షేమంగా ఉంటారు. ఈ చిన్న విషయం తెలియక కాదు, తెలిసీ అడవుల విధ్వంసాన్ని ఆపలేకపోవడం ఆధునిక మానవుని దుస్థితి. మరీ ముఖ్యంగా సంపన్న వర్గాల, సంపన్నదేశాల విధానాలు అడవుల క్షయానికి దారితీస్తున్నాయి. ఇటీవల అమెజాన్ అడవులు దగ్ధం కావడం పర్యావరణవేత్తల్ని, ప్రకృతి ప్రేమికుల్ని తీవ్ర ఆందోళనకు లోను చేసింది. ప్రపంచవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. తమ అభివృద్ధికి ఆటంకమైతే అడవుల్ని ఉపేక్షించడం సాధ్యం కాదన్నది పాలకుల సమాధానం.

మన దగ్గర నల్లమల్లలో యురేనియం తవ్వకాలకు వ్యతిరేకంగా వినిపించిన తీవ్ర నిరసనల నేపథ్యంలో వాటిని అనుమతించబోమని పాలకులు చెప్పారు. అయినప్పటికీ ఆచరణలో ఏం జరుగుతుందన్నది ప్రశ్నే.. ఆదిమానవుల నివాసం అరణ్యమే. అరణ్యాల్ని దాటుకొని ప్రయాణించే క్రమాన చెట్లని నరికివేసి, వ్యవసాయయోగ్యమైన భూములుగా మార్చారు. అంతమాత్రాన ఇవాళ భారీ ప్రాజెక్టులు, మైనింగ్ తవ్వకాల కోసం వేలాది హెక్టార్ల అడవుల్ని నిర్మూలించడం క్షంతవ్యం కాదు. ఎందుకంటే జీవవైవిధ్యం సమతుల్యం మీదనే మానవుని జీవనం ఆధారపడి ఉంది. ఉత్తరాఖండ్‌లో ఉవ్వెత్తున వచ్చిన వరదలకు, అక్కడ కొండల మీద నిర్మించిన ప్రాజెక్టులే కారణమని పర్యావరణవేత్తలు తేల్చిచెప్పారు.

మానవుని అవసరాలకు అనుగుణంగా అడవుల్ని ఉపయోగించుకోడంలో తప్పులేదు. అడవుల్లోని జీవ వైవిధ్యానికి, పచ్చదనానికి భంగం కలగకుండా వాటిని వినియోగించుకునే విధివిధానాల్ని అనుసరించాలి. దీనికి భిన్నంగా అడవుల్ని నేలమట్టం చేయడం దుర్మార్గం. ఇది కూర్చున్న చెట్టు కొమ్మను తానే నరుక్కోవడం వంటి ఆత్మహత్యాసదృశ్యమైన చర్య.

ఈ సత్యం అందరికీ తెలుసు. అయినా లక్షల హెక్టార్ల అడవుల నిర్మూలనకు ప్రభుత్వాలు అనుమతించడం వైచిత్రి. కలపదొంగల వల్ల, జంతువుల్ని వేటాడేవారి వల్ల జరిగే నష్టం చాలా చిన్నది. వీరితో పో లిస్తే అడవి ఉనికిని దెబ్బతీసే ప్రభుత్వ విధానాలు అడవులకీ, వాటిని అంటిపెట్టుకొని ఉన్న జనాలకీ తీవ్రమైన శరాఘాతం. ఒకవైపు అటవీభూభాగ విస్తీర్ణం తగ్గిపోతుంటే మరోవైపు ఈ విస్తీర్ణం పెరుగుతున్నట్టుగా ప్రభుత్వం చెబుతున్నది. ఇది అంకెల గారడీ. ఒకప్పుడు మన దేశంలో 30శాతానికి పైగా అడవులు విస్తరించి ఉండేవి. ఇవుడు దేశ భూభాగంలో అటవీ విస్తీర్ణం 21.34శాతం మాత్రమే. దట్టమైన అరణ్యాల జోలికి అసలు వెళ్ళకూడదని అంతర్జాతీయంగా పర్యావరణవేత్తలు పదేపదే చెబుతున్నారు. కానీ మన దేశంలో భారీ డ్యాంల కోసం, రక్షణ విభాగం, జలవిద్యుత్ ప్రాజెక్టులు, గనుల నిర్మాణం కోసం దట్టమైన అరణ్యాల్ని సైతం నిర్మూలిస్తున్నారు. దీని ప్రభావం దీర్ఘకాలికం. జీవవైవిధ్యం దెబ్బతినడమే కాక అకాల వర్షాలు, తుఫాన్లు, వరదలు, భూకంపాలు తలెత్తడానికి దారితీస్తుంది. అభివృద్ధి జరగాలంటే అడవులు అంతరించక తప్పదనే వాదన ముందుకు తెస్తున్నారు.

# నారసింహుని సేవలో ప్రముఖులు







యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని ఆదివారం వేరువేరుగా దర్శించుకున్న ప్రముఖులు 1) శరత్ ప్రకాష్ పాటిల్ కర్ణాటక మెడికల్ ఎడ్యుకేషన్, స్కిల్ డెవలప్మెంట్ మంత్రి, 2) మల్ రెడ్డి రంగారెడ్డి కుటుంబ సమేతంగా ఎమ్మెల్యే ఇబ్రహీంపట్నం తెలంగాణ, 3) వి.బి. కమలహాసన్ రెడ్డి తెలంగాణ ఐపీఎస్, ఐజి డైరెక్టర్ జనరల్ డ్రగ్స్ కంట్రోల్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వీరు ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి వేద ఆశీర్వచనంలో పాల్గొన్న వీరికి ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం చేసి అక్షింతలు అందజేయగా సూపర్డెంట్ రాజన్ బాబు లడ్డు ప్రసాదం అందజేశారు.

# పిట్టల బాలరాజు జన్మదిన వేడుకలు

యాదాద్రి భువనగిరి, మేజర్‌న్యూస్: కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజు జన్మదిన వేడుకలు ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ బర్రె జహంగీర్ మాట్లాడుతూ పిట్టల బాలరాజు కాంగ్రెస్ పార్టీ కి ఎనలేని సేవలు చేశారు అన్నారు. రానున్న రోజులు ఉన్నత శిఖరాలు అనుభవించాలి అని, భగవంతుడి ని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కూర వెంకటేష్, బర్రె జహంగీర్, కౌన్సిలర్ క్యారామ్ కొండ వెంకటేష్, జగన్, వాడిచార్ల కృష్ణ యాదవ్, డాకూరి ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.



ఈ నెల 12,13,14 వ తేదీలలో

# ఘనంగా సంక్రాంతి సంబురాలు



యాదాద్రి భువనగిరి, మేజర్‌న్యూస్ ః ఆదివారం భువనగిరి పట్టణంలోని సిఎస్ఎన్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ నెల 12,13,14 న నిర్వహించే సంక్రాంతి సంబురాలు, జిల్లా స్థాయి గ్రామీణ క్రీడల సన్నాహక సమావేశం, మైదానాన్ని పరిశీలించిన తెలంగాణ ఉద్యమ నాయకలు. ఈ కార్యక్రమంలో జిట్టా బాలకృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎద్ల రాజేందర్ రెడ్డి, కౌన్సిలర్లు గోమరి సుధాకర్ రెడ్డి, అజీముద్దీన్, అందే శంకర్, నాయకులు బద్దం భాస్కర్ రెడ్డి, కుసంగి రాములు, చిలుగురి సత్తి రెడ్డి, చింతల లక్ష్మీ నారాయణ, కుశంగుల రాజు, బచ్చు శ్రీనివాస్, బాషబోయిన రాజేష్, పట్నం కమలాకర్, బెల్లి చంద్రశేఖర హమీద్ పాషా, రత్నాపురం శ్రీనివాస్, దాసరి శ్రీనివాస్, సుధగాని రాజు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ నిర్మాణం చాలా గొప్పది

## – సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో 2024 పార్టీ సభ్యత్వం పునరుద్ధరణ సందర్భంగా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గోద శ్రీరాములు జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ పార్టీ నిర్మాణం చేయడంలో సభ్యులు క్రియాశీల పాత్ర వహించాలని ప్రజాసంఘాల ప్రతిష్ట కోసం వాటి సమస్యల పరిష్కారం కోసం ప్రజల మధ్య నుండి ప్రజా పోరాటాలు నిర్వహించాలని పార్టీ నిర్మాణం లో కొనసాగటం పార్టీ నిర్మాణమే చాలా గొప్పదని దానిని అనుసరించి పని చేస్తే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. ఈ సమావేశానికి మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పార్టీ సభ్యత్వం మండలానికి సంబంధించినది తెలియజేశారు పార్టీ నిర్ణయించిన సభ్యత్వం మరో 20 శాతం పెంచాలని సూచించిందని ఇందులో యువజన,విద్యార్థి మహిళా రంగాలను పార్టీలోకి కొత్త క్యాడర్‌ను ఆహ్వానించాలని కొత్త సభ్యత్వం చేర్పించుటకు కృషి చేయాలని సభ్యులను కోరారు. అనేక సంవత్సరాలుగా పూర్తి కాని మూసి ప్రక్షాళన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అన్ని రాజకీయ పార్టీలు ప్రజా ఆందోళన ద్వారా గుర్తు చేసినప్పటికీని ప్రక్షాళన పూర్తి చేయలేదని ఈ కారణంగా ప్రమాదం పెరుగుతు ఉన్నదని ఇప్పటికైనా కొత్తగా ఏర్పాటు అయిన రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రక్షాళన విషయంలో తగు జాగ్రత్తలు తీసుకొని ప్రక్షాళనను మొదలు పెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు, దీనికోసం కమ్యూనిస్టు పార్టీ ప్రజా ఆందోళన నిర్వహిస్తామని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు బోడిగే సుదర్శన్, సల్వాది రవీందర్, చొప్పరి వెంకటేష్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సూరారం జాను పాల్గొన్నారు.

# ఉర్సు ఉత్సవాలు ప్రారంభం

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : హజ్రత్ సయ్యద్ షావలి ఉల్లా (సయ్యద్ సాబ్) వారి ఉర్సు ఉత్సవాలు సందర్భంగా స్థానిక తాలూదారి మజీద్ పాత కలెక్టరేట్ నల్గొండ నుండి గంధం భక్తి శ్రద్ధలతో ఉరుసు ఉత్సవాల కమిటీ అధ్యక్షులు అయిన కట్టెల శివకుమార్ ఆధ్వర్యంలో గంధం ప్రారంభించబడి ఊరేగింపుగా మునుగోడు రోడ్డు ఈద్గా దర్గా సయ్యద్ షావలి దర్గాకి రాత్రి 8 గంటలకు చేరుకుంటుంది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని 2 రోజు ఈద్గా నందు హజ్రత్ సయ్యద్ షావలి ఉల్లా దర్గా నందు ప్రత్యేక ప్రార్థనలు దీపారాధన చేసి జుమా నమాజ్ తర్వాత భోజన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఉర్స్ కమిటీ అధ్యక్షులు కట్టెల



శివకుమార్ మాట్లాడుతూ భవిష్యత్తులో దర్గా అభివృద్ధికై తోడ్పడుతానని రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని పాడిపంటలు పండాలని కట్టెల శివకుమార్ అధ్యక్షతన అన్ని కార్యక్రమాలు సక్రమంగా జరిగినందున భక్తులకు మరియు దర్గా కమిటీ సభ్యులకు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గుత్తా అమిత్ రెడ్డి వారు దర్గాని సందర్శించి చాధర్, పూలచాదర్ సమర్పించి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మాతావలి అహ్మద్, షేక్ హాబీ బ్రదర్స్ అడ్వకేట్ మస్యుద్దీన్ మాజీ జిల్లా దర్గా అధ్యక్షులు సయ్యద్ జాఫర్ ఖాన్ పట్టణ టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అషం కౌన్సిలర్స్ అభిమన్యు శ్రీనివాస్ ఇంతియాజ్ అలీ మొయిన ఉర్దూ డైరెక్టర్ జియా బాయ్ మామిడి కార్తీక్ ఇర్ఫాన్ హెజాజ్ సంగం రాష్ట్ర నాయకులు కొండేటి నరేష్ కుమార్ బిక్షం నాగయ్య అల్లం పెల్లి కొండల్ సుధీర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానాలయంలో ఏకాదశి లక్ష పుష్పార్చన పూజలు

## ఆలయ తిరుమాడ వీధుల్లో భక్తుల రద్దీ



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం ఆదివారం సర్వేషా మేకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని యాదాద్రి శ్రీలక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో స్వామి అమ్మవారులకు ఘనంగా లక్ష పుష్పార్చన పూజలు ఆలయ ప్రధానార్చకులు, అర్చకులు, సుమారు గంట పాటు, ప్రధాన ఆలయంలోని ఆలయ ముఖమండపంలో లక్ష పుష్పార్చన పూజలు, పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం ఆలయ అర్చకులు చేపట్టారు. వేదపండితుల, వేద మంత్రోచ్ఛారణ చేత, సన్నాయి మేళం నడుమ ఆలయ సంప్రదాయం ప్రకారం ఈ ఉత్సవం శాస్త్రోక్తంగా జరిగింది. లక్ష పుష్పార్చన పూజల్లో పాల్గొన్న భక్తులకు, విశిష్టతను తెలియజేశారు. ఆదివారం సెలవు దినం కావడంతో ఆలయ తిరుమాడ వీధుల్లో, క్యూలైన్లలో, ప్రసాద విక్రయ శాల, పార్కింగ్ స్థలాలలో భక్తుల రద్దీ ఉచిత దర్శనానికి రెండు గంటలు ప్రత్యేక దర్శనానికి గంట సమయం పట్టింది. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం నిత్య కైంకర్యాలతో మొదలై రాత్రి శనోత్సవంతో ముగిశాయి. ఆదివారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 43,61,283. ఆదివారం ఒమేగా హాస్పిటల్ హైద్రాబాద్ యాజమాన్యం టి.శ్రీకాంతారావు వారు వెండి సుమారు 1కేజీ బరువు గల పూలబుట్టను విరాళముగా సమర్పించినారు. అదేవిదంగా దేవస్థాన పర్మినెంట్ యావన్మంది సిబ్బందికి వస్త్రములు బహుకరించినారు.

